# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





లోపలి పేజీలో

నేడు ఇటు గొల్లపాలెం-అటు కొంగోడు శ్రీధనమ్మ తల్లుల తీర్థం


అనంతపురము | సంపుటి:02 | సంచిక:213 | గురువారం | ఏప్రిల్ 17, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana

# రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి

**16వ ఆర్థిక సంఘాన్ని కోరిన సీఎం చంద్రబాబు**

**-నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామన్న సీఎం**

**-రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి**

**-స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలని కోరిన చంద్రబాబు**

**-16వ ఆర్థిక సంఘానికి స్వయంగా స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. రాష్ట్రం లో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని పేర్కొన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు.

మిగతా 2లో





# వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస

**-ప్రధానికి వివరించారా అని ఆరా తీసిన అరవింద్ పనగారియా**

**-రానున్న రోజుల్లో వాట్సాప్ ద్వారానే 1000 సేవలు అందిస్తామన్న సీఎం**

**-వాట్సప్ గవర్నెన్స్‌కు హ్యాట్సాఫ్ చెప్పిన ఛైర్మన్, కమిషన్ సభ్యులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సీఎం చంద్రబాబు 16వ ఆర్థిక సంఘానికి ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ అంశాలపై వివరణ ఇచ్చారు. అనంతరం ఆయా అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై ఛైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు కురిపించారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగరియా అడిగారు. ఇంకా లేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్ట్‌పై వివరిస్తామని సీఎం తెలిపారు.

మిగతా 2లో



# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బిఆర్ గవాయ్

**-మే 13న ఖన్నా పదవీ విరమణ**

**-మే 14న బిఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం**

**-ఆరు మాసాలే సిజెఐగా ఉండనున్న గవాయి**

న్యూఢిల్లీ: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ నియమితులయ్యారు.

మిగతా 2లో



# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం... మే 15 వరకు స్టేటస్ కో... సుప్రీం కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలోనే మే 15 వరకు కంచ గచ్చిబౌలి భూముల్లో స్టేటస్‌కో కొనసాగించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది.

మిగతా 2లో



# క్రిప్టో నియంత్రణ చట్టం కోరుతూ పిటిషన్.. విచారణకు సుప్రీం నో

న్యూఢిల్లీ : క్రిప్టో కరెన్సీల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ విషయంలో ఆదేశాలు జారీ చేయలేమని పేర్కొంది. క్రిప్టో కరెన్సీలపై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు దాఖలయ్యాయని పిటిషనర్ల తరఫు న్యాయవాది పేర్కొన్నారు. జస్టిస్ బీఆర్‌గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం ముందు ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. క్రిప్టో కరెన్సీలను నియంత్రించడానికి ఎలాంటి చట్టాలు లేనందున , కేంద్రానికి, ఇతర సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్లు కోరుతున్నారని ధర్మాసనం పేర్కొంది.

మిగతా 2లో

# సిద్ధాంతాల పోరులో కాంగ్రెస్‌దే పైచేయి కాగలదు



**కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ..గుజరాత్‌లో పార్టీ పునరుజ్జీవానికి నాంది**

మోదసా (గుజరాత్) : గుజరాత్‌లో కాంగ్రెస్ శ్రేణులు 'నైతిక స్థైర్యం కోల్పోయినట్లుగా' కనిపిస్తోందని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం అంగీకరించారు. తమ పార్టీ మాత్రమే ఆర్‌ఎస్‌ఎస్‌బిజెపి ద్వయాన్ని ఓడించగలదని ఆయన స్పష్టం చేశారు. కాషా య ప్రత్యర్థులతో పోరును సైద్ధాంతిక పోటీగా ఆయన అభివర్ణించారు. గుజరాత్‌లో రాహుల్ పర్యటించడం ఒక వారంలో ఇది రెండవ సారి. రాష్ట్రంలో పార్టీ పునరుజ్జీవానికి రాహుల్ ఒక వ్యూహాన్ని ప్రతిపాదించారు. క్రియాశీలకంగా లేని, లేదా 'బిజెపి కోసం పని చేస్తున్న' పార్టీ నాయకులను తొలగిస్తామని ఆయన వాగ్దానం చేశారు. ఒకప్పుడు శక్తిమంతమైన రాజకీయ శక్తిగా కాంగ్రెస్ ఉన్న రాష్ట్రం గుజరాత్ ప్రతిపక్షానికి అత్యంత ముఖ్యమైన రాష్ట్రం అని ఆయన పేర్కొన్నారు.ఆర్‌ఎస్‌ఎస్‌ను, సుమారు 30 సంవత్సరాలుగా గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపిని చిత్తు చేయాలన్న దృఢసంకల్పాన్ని రాహుల్ వ్యక్తం చేశారు. గుజరాత్‌లో సంస్థ పునరుజ్జీవానికి వృద్ధ పార్టీ పథకంలో భాగంగా జిల్లా శాఖలను పటిష్ఠం చేసే పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన తరువాత రాహుల్ ఆరావళి జిల్లా మోదసా పట్టణంలో బూత్ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. గుజరాత్‌లో 2027 ద్వితీయార్ధంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఒక ఎఐసిసి పరిశీలకుడు, నలుగురు రాష్ట్ర పరిశీలకులతో కూడిన ఐదుగురు సభ్యుల కమిటీ ఆరావళి జిల్లాతో ఆరంభించి గుజరాత్‌లో పార్టీ 41 జిల్లా శాఖలు (ఎనిమిది నగరాలతో సహా) ఒక్కొక్కదానికి కొత్త అధ్యక్షులను నియమించే ప్రక్రియను పర్యవేక్షిస్తుంది.

మిగతా 2లో

# మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి

**భూములు ఇచ్చిన రైతులకు అండగా ఉంటాం: మంత్రి నారాయణ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



రాజధాని అమరావతిపై కొంతమంది లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలు వద్దు అని చెప్పుకొచ్చారు. రైతుల భూముల ధర నిలవాలన్నా....పెరగాలన్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలి అని ఆకాంక్షించారు. వెలగపూడిలోని సచివాలయంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. విదేశాల నుంచి వచ్చి ఇండస్ట్రీస్ పెట్టాలంటే ఫ్లైట్ కనెక్టివిటీ ఉండాలి అని వ్యాఖ్యానించారు. అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కట్టాలనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానం అని చెప్పుకొచ్చారు. 'స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి...జనాభా పెరుగుతుంది. ఎయిర్పోర్ట్ కోసం భూసేకరణ లేదా భూసమీకరణ అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే అమరావతిలో పనులు ప్రారంభం అయ్యాయి. భూములిచ్చిన రైతు సోదరులకు ఎలాంటి అపోహ వద్దు...ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేస్తాం.

మిగతా 2లో

# అమిత్ షాను మోడీ కట్టడి చేయాలి



**-బెంగాల్ అరాచకం బిజెపి కుట్రనే**

**-వక్ఫ్ చట్టంతో విభజన రేఖలు**

**-బిఎస్ఎఫ్ సాయంతోనే చొరబాట్లు**

**-ఇమామ్‌లతో భేటీలో మమత బెనర్జీ**

కోల్‌కతా: ప్రధాని మోడీ ఇకనైనా హోం మంత్రి అమిత్ షాను అదుపులో పెట్టాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ చురకలు పెట్టారు. బెంగాల్‌లో ఇప్పుడు వక్ఫ్‌పై నిరసనల పేరిట జరుగుతున్నదంతా ఓ వ్యూహం ప్రకారం సాగుతున్నదని విమర్శించారు. ఏదో విధంగా బెంగాల్‌ను, ఇక్కడి టిఎంసిని ఇరుకున పెట్టడమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అంతిమ లక్షంగా కన్పిస్తోందని చెప్పారు. ఇమామ్‌లతో ఆమె బుధవారం జరిపిన సమావేశంలో తీవ్రస్థాయిలో కేంద్రంపై విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో ఇప్పటి ఘర్షణలు కేవలం అమిత్ షా వ్యూహంలో భాగం అని విమర్శించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని, అవకాశం కోసం చూసి ఇప్పుడు నిరసనలను ఈ విధంగా కేంద్రం హింసాత్మకం చేసిందని ఆరోపించారు. బిఎస్ఎఫ్ ఏదో విధంగా ఇక్కడ ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు అమిత్ షా వ్యూహం పన్నారని తెలిపారు.

మిగతా 2లో



లోపలి పేజీలో

చిట్ట చివరి ఆయకట్టు వరకు పూర్తి స్థాయిలో సాగునీరు : కలెక్టర్ మహేష్ కుమార్



గోవుని-గోవిందుని-రాజకీయానికి వాడిన వాడుఎవ్వరుబాగుపడలేదు:పులివర్తి నాని..

ప్రజాభూమి ,చంద్రగిరి:

టీటీడీ గోశాలపై భూమన కరుణాకర్ రెడ్డి & టీం అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వెంకటేశ్వర స్వామి పైన నమ్మకం లేని వ్యక్తి కరుణాకర్ రెడ్డి ని,అలాంటివ్యక్తినిరెండుసార్లు టీటీడీ చైర్మన్ గాపని చేశారనిపులివర్తి నాని అన్నారు.ఈ సందర్భంగాతిరుపతి ప్రెస్ క్లబ్'లోఆయనమాట్లాడుతూ:భూమన కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా ఉన్నప్పుడు ఎన్ని దారుణాలు, అవకతవకలు జరిగాయో ప్రతి ఒక్కరికి తెలుసునని,కరుణాకర్ రెడ్డి టీటీడీ కీర్తిని,హిందువులమనోభావాలను దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్నారు. చెవిరెడ్డి తుమ్మల గుంట చెరువును పూడ్చడం వల్ల వర్షపు నీరంతా గోశాలలోకి చేరి సుమారు 60 నుంచి 70 ఆవులు మరణిస్తే కరుణాకర్ రెడ్డి అప్పుడు నోరుమెదపలేదని,మహిళా విశ్వవిద్యాలయంలోకి నీరు చేరి విద్యార్థి నులు వసతి సముదాయాలు వదిలి ఇబ్బంది పడ్డప్పు డు కరుణాకర్ రెడ్డి కి కనిపించలేదా!

మిగతా 2లో



లోపలి పేజీలో

రహదారుల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబడతా

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి

## సిద్ధాంతాల పోరులో కాంగ్రెస్‌దే పైచేయి కాగలదు

మొదటిపేజీ తరువాయి

మరిన్ని అధికారాలు దత్తం చేయడం, జిల్లా శాఖలకు నిధులు సమకూర్చడం, సీనియర్ నేతల పని తీరును మదింపు వేయడం, అట్టడుగు క్రియాశీలక కార్యకర్తలను ప్రమోట్ చేయడం, చురుకుగా లేని, లేక 'బీజేపీ కోసం పని చేస్తున్న' నాయకులను తొలగించడం వంటి పలు వాగ్దానాలను రాహుల్ తన ప్రసంగంలో కార్యకర్తలకు చేశారు. 'ఇది సిద్ధాంతాల మధ్య సమరం. సిద్ధాంతాలు ఉన్న పార్టీలు రెండే ఉన్నాయి.ఒకటి బీజేపీ, రెండవది కాంగ్రెస్. కాంగ్రెస్ మాత్రమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను ఓడించగలదు. గుజరాత్ పార్టీకి ఎంతో ముఖ్యమైన రాష్ట్రం. ఎందుకంటే బీజేపీ పరాజయానికి మార్గం గుజరాత్ మీదుగానే సాగుతుంది' అని ఆయన చెప్పారు. 'ఒక విధంగా గుజరాత్ నుంచి వచ్చిన పార్టీ మహోన్నత నేతలు మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ఉనికిలోకి వచ్చింది' అని రాహుల్ సభికులతో చెప్పారు. సుమారు మూడు దశాబ్దాలుగా గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో లేనందున రాష్ట్రంలో పార్టీ శ్రేణులు 'నైతిక స్థైర్యం కోల్పోయారు' అని అంగీకరించిన రాహుల్ కాషాయ పార్టీని ఓడించడం కష్టం ఏమీ కాదని స్పష్టంచేశారు. 'ఇక్కడ బీజేపీని ఓడించడం కష్టమని మీరు భావిస్తుంటారు. ఇప్పుడు సంస్థే అభ్యర్థులను ఎంపిక చేస్తుంది.పై నుంచి ఎవ్వరూ అభ్యర్థుల గురించి నిర్ణయం తీసుకోబోరు' అని రాహుల్ చెప్పారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బిఆర్ గవాయ్

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా పదవి కాలం మే 13వ తేదీతో ముగియనుంది. ఆయన స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా గవాయ్ పేరును సంజీవ్ ప్రతిపాదించారు.దీంతో మే 14వ తేదీన గవాయ్‌తో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. బిఆర్ గవాయ్ పూర్తి పేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన నవంబర్ 24, 1960లో అమ్రావతిలో జన్మించారు. మార్చి 16, 1985లో బార్‌లో చేరారు. నవంబర్ 12, 2005న ఆయన హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. మే 24, 2019న సుప్రీం కోర్టుకు పదోన్నతి పొందారు. ఆయన కీలక తీర్పులు ఇచ్చిన బెంచ్‌లో సభ్యులుగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌లో గవాయ్ కూడా ఒకరు. మే 14వ తేదీన ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న గవాయ్.. నవంబర్ 24, 2025 వరకూ ఆ పదవిలో కొనసాగనున్నారు.

నిరుడు నవంబర్ 11న 51వ సీజెఐగా ప్రమాణ స్వీకారం చేసిన ఖన్నా తదుపరి సిజెఐగా జస్టిస్ గవాయి నియామకానికి కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖకు సిఫార్సు చేశారు. 2010లో జస్టిస్ కెజి బాలకృష్ణన్ రిటైర్‌మెంట్ తరువాత సిజెఐగా నియుక్తుడు కానున్న రెండవ షెడ్యూల్డ్ కులాల న్యాయమూర్తి జస్టిస్ గవాయి. ఆయన ప్రముఖ సంఘ సేవకుడు, బీహార్, కేరళ మాజీ గవర్నర్ దివంగత ఆర్ఎస్ గవాయి కుమారుడు. సుప్రీం కోర్టు న్యాయమూర్తుల రిటైర్‌మెంట్ వయస్సు 65 సంవత్సరాలు. 1960 నవంబర్ 24న అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయి 2003 నవంబర్ 14న బొంబాయి హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

ఆయన 2005 నవంబర్ 12న హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. జస్టిస్ గవాయి విశిష్ట తీర్పులు వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనాలు పెక్కింటిలో సభ్యుడుగా ఉన్నారు. పూర్వపు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పించిన 370 అధికరణం నిబంధనలను రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని ఏకగ్రీవంగా 2023 డిసెంబర్‌లో ధ్రువీకరించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో ఆయన సభ్యుడు. జస్టిస్ గవాయి సభ్యుడుగా ఉన్న ఐదుగురు సభ్యుల మరొక రాజ్యాంగ ధర్మాసనం రాజకీయ పార్టీల నిధుల కోసం ఎలక్టొరల్ బాండ్ల పథకాన్ని రద్దు చేసింది. రూ. 1000, రూ. 500 కరెన్సీ నోట్ల చలామణీని రద్దు చేయాలన్న 2016 నాటి కేంద్ర నిర్ణయానికి 4:1 మెజారిటీ తీర్పుతో ఆమోద ముద్ర వేసిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే. సాంఘికంగా, విద్యావిషయకంగా అత్యంత వెనుకబడిన కులాల అభ్యున్నతికి రిజర్వేషన్ మంజూరు నిమిత్తం షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణకు రాజ్యాంగబద్ధంగా రాష్ట్రాలకు 6:1 మెజారిటీ తీర్పుతో సాధికారత కల్పించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయికి భాగం ఉంది.జస్టిస్ గవాయి అధ్యక్షుడుగా గల ఒక ధర్మాసనం ముఖ్యమైన ఒక తీర్పులో పాన్ ఇండియా మార్గదర్శక సూత్రాలు నిర్దేశించింది. ముందస్తు షోకాజ్ నోటీసు లేకుండా ఏ ఆస్తినీ కూల్చివేయరాదని, బాధితులకు స్పందించేందుకు 15 రోజులు వ్యవధి ఇవ్వాలని బెంచ్ ఆదేశించింది. అడవులు, వన్యప్రాణులు, వృక్షాల పరిరక్షణకు సంబంధించిన వ్యవహారాలను విచారిస్తున్న బెంచ్‌కు కూడా ఆయన సారథిగా ఉన్నారు. ఆయన 1985 మార్చి 16న బార్‌లో చేరారు. ఆయన నాగ్‌పూర్ మునిసిపల్ కార్పొరేషన్‌కు, అమరావతి మునిసిపల్ కార్పొరేషన్‌కు, అమరావతి విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. ఆయనను 1992 ఆగస్టు నుంచి 1993 జూలై వరకు బొంబాయి హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించారు. ఆయన 2000 జనవరి 17న నాగ్‌పూర్ బెంచ్‌కు ప్రభుత్వ ప్లీడర్‌గా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించారు.

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం

## మే 15 వరకు స్టేటస్ కో...: సుప్రీం కోర్టు ఆదేశాలు...

మొదటిపేజీ తరువాయి

వివరాలు.. కంచ గచ్చిబౌలి భూమి వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. గత విచారణ సందర్భంగా... కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. అలాగే ఇందుకు సంబంధించి వివరణాత్మక అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేతను నిలిపివేయాలని ఆదేశించింది.

అయితే తాజాగా న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈరోజు మరోమారు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ... కోర్టు ఆదేశాల మేరకు ప్రతిదీ నిలిపివేయబడిందని చప్పారు. ఈ క్రమంలోనే చెట్లను నరికివేయడానికి ప్రభుత్వానికి సంబంధిత అధికారుల నుంచి అనుమతి ఉందా? అని ప్రశ్నించారు. అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు చెప్పారు. మరోవైపు అమికస్ క్యూరీగా హాజరైన సీనియర్ న్యాయవాది కె పరమేశ్వర్... ప్రభుత్వం స్వీయ-ధృవీకరణ విధానాన్ని అవలంబించిందని చెప్పారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తీవ్రమైన చర్య నుండి రక్షించాలనుకుంటే... ఆ వంద ఎకరాలను ఎలా పునరుద్ధరించాలో ఒక ప్రణాళికతో ముందుకు రావాలని సింఘ్వీ(తెలంగాణ ప్రభుత్వం)కి సూచించింది. అయితే ఇందుకు సింఘ్వీ స్పందిస్తూ... కొన్ని లోపాలు ఉండవచ్చు, కానీ చర్యలు నిజాయితీగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేవలం సమన్వయకర్త మాత్రమేనని... ఆమె త్వరలో పదవీ విరమణ చేయబోతున్నారని తెలిపారు.ఈ విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ స్పందిస్తూ... అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. 1996 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించినా చూస్తూ ఊరుకోబోమన్నారు.న్యాయవాది పరమేశ్వర్ వాదనలు వినిపిస్తూ... భూమిని ప్రైవేట్ పార్టీకి తనఖా పెట్టారని తెలిపారు. ''మొత్తం భూమిని ఇప్పుడు ఒక ప్రైవేట్ పార్టీకి తనఖా పెట్టారు. ప్రధాన కార్యదర్శికి కూడా ఆ విషయం తెలుసు. ఈ తనఖా మార్పిడికి వీలుకాని బాండ్లను పొందేందుకు సృష్టించబడింది'' అని ఆయన అన్నారు.అయితే ఈ కేసులో తన దృష్టి చెట్ల నరికివేత, అటవీ రక్షణపైనే ఉందని... తనఖాపై కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ''మేము తనఖా, అన్నింటిపై దృష్టి పెట్టడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఎన్ని చెట్లు నరికివేయబడ్డాయో మాత్రమే మేము పరిశీలిస్తున్నాము.వందల ఎకరాల అడవులు నాశనం చేయబడుతున్నాయని మాత్రమే మేము పరిశీలిస్తున్నాము. మీరు ఏదైనా చేయాలనుకుంటే అందుకు సరైన అనుమతులు తీసుకొని ఉండాలి'' అని పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ... కోర్టు ఆదేశాలనురాష్ట్ర ప్రభుత్వం పాటిస్తుందని అన్నారు. తాము సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ క్రమంలోనే... కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ) ఆ స్థలాన్ని పరిశీలించిన తర్వాత సమర్పించిన నివేదికపై స్పందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది. ఈ ప్రాంతంలో 100 ఎకరాల్లో అటవీ నిర్మూలన వల్ల ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించడానికి చర్యలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ వైల్డ్‌లైఫ్ వార్డెన్‌ను కోర్టు ఆదేశించింది. పునరుద్ధరణ ప్రయత్నాలను వ్యతిరేకించే ఏ ప్రయత్నం చేసినా రాష్ట్ర అధికారులకు తాత్కాలిక జైలు శిక్ష విధించబడుతుందని జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం హెచ్చరించింది.''ఏప్రిల్ 3 నాటి మా ఉత్తర్వు ప్రకారం సీఈసీ ఆ స్థలాన్ని పరిశీలించి నివేదికను సమర్పించింది. సీఈసీ నివేదిక చాలా పెద్దదిగా ఉందని... అందువల్ల స్పందించడానికి సమయం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన డాక్టర్ సింఘ్వి అన్నారు. 4 వారాల సమయం మంజూరు చేయబడింది. రాష్ట్రం సమాధానం దాఖలు చేయనివ్వండి'' అని ధర్మాసనం ఆదేశించింది. ఇందుకు సంబంధించిన తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. అయితే అప్పటివరకు స్టేటస్ కో కొనసాగించాలని, ప్రస్తుతానికి ఒక్క చెట్టును కూడా నరికివేయకూడదని ఆదేశించింది.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి...

మొదటిపేజీ తరువాయి

ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించారు.

**ఆర్థిక సంఘానికి సాదర స్వాగతం..**

రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరణ ఇచ్చారు.

**గత ప్రభుత్వంలో ఐదేళ్లూ తీవ్ర నష్టం..**

2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సీఎం వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం అందించాలని సీఎం కోరారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా కేంద్రం కేటాయింపులు జరిపేలా సిఫార్సులు చేయాలని సీఎం విన్నవించారు.

**పనగారియా సేవలు ఎంతో విలువైనవి..**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన దేశానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. పనగారియా నీతి ఆయోగ్‌లో పని చేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫార్సు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను" అని సిఎం అన్నారు.

**మోదీ నాయకత్వంలో దేశ ముఖచిత్రం మారుతోంది..**

"ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం. 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.

**నాలుగు సార్లు సీఎంగా చేసినా ఇన్ని సవాళ్లు చూడలేదు..**

"నేను ప్రస్తుతం నాలుగో సారి సీఎంగా ఉన్నాను. కానీ ఇన్ని సవాళ్లు, ఇన్ని ఆర్థిక కష్టాలు ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకత్వానికి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్ లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ సుపరిపాలన అందిస్తున్నాం.

సమయంలో ఈ రోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే...రేపు పుంజుకుని మాకున్న బలం ద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మా వంతు పాత్ర పోషిస్తాం. తద్వారా దేశ నిర్మాణంలో ముఖ్యమైన రాష్ట్రంగా నిలుస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు, ఉద్యోగ కల్పనకు అవసరమైన పెట్టుబడులు సాధించేందుకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానంతో మేం పని చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని, రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి... నేటికీ ఎంతో అభివృద్ధి చెందిందని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

## క్రిప్టో నియంత్రణ చట్టం కోరుతూ పిటిషన్.. విచారణకు సుప్రీం నో

మొదటిపేజీ తరువాయి

అయితే ఇది విధాన రూపకర్తల పరిధి లోని అంశమని, తాము ఆదేశాలు ఎలా జారీ చేయగలం ? అని కోర్టు ప్రశ్నించింది. ఇలాంటి అంశాల్లో తాము కేంద్రాన్ని నిర్దేశించలేమని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం ముందు వాదనలు వినిపించాలని పిటిషనర్లకు కోర్టు సూచించింది. క్రిప్టో కరెన్సీలను నియంత్రించడానికి , సంబంధిత నేరాలను సమర్థవంతంగా దర్యాప్తు చేయడానికి ఒక యంత్రాంగంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది జనవరిలో సుప్రీం కోర్టుకు నివేదించిన విషయం తెలిసిందే.

## మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి

మొదటిపేజీ తరువాయి

మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం'అని రాష్ట్రమంత్రి నారాయణ హామీ ఇచ్చారు. రాజధాని అమరావతిపై లాంగ్ విజన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తుంటే..కొందరు లేని పోని అనవసర అపోహలు సృష్టిస్తున్నారు అని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. అమరావతిలో పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని... రైతుల భూముల విలువ పెరగాలంటే పరిశ్రమలు తప్పకరావాలి అని ఆకాంక్షించారు. పరిశ్రమలు రావాలంటే అదనపు భూమి అవసరం ఉంటుందని చెప్పుకొచ్చారు. అంతేకాదు అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఉటుందని... ఇప్పటికే భూములు ఇచ్చిన వాటి విలువ పెరగడం కోసం మరికొంత భూమి అవసరమని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. భూసేకరణ అయితే రైతులు నష్టపోతారని.. త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అమరావతిలో మరో ఏడాదిలోపు ఉద్యోగుల భవనాలు, ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు.

అమరావతిలో కాలుష్య భరితమైన పరిశ్రమలు కాకుండా స్మార్ట్ ఇండస్ట్రీలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి నారాయణ తెలిపారు. స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు కోసం విదేశీ పెట్టుబడిదారులు అమరావతికి రావల్సి ఉంటుందని...అందుకోసమే ఫ్లైట్ కనెక్టవిటీ ఉండేలా ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు 5వేల ఎకరాల భూమి అవసరం అన్నారు. అయితే దీనికోసం భూసేకరణ చేయాలా....ల్యాండ్ పూలింగ్ చేయాలా అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇప్పటికే అమరావతిలో 64 వేల కోట్ల పనులకు పరిపాలనా ఆమోదం లభించిందని....చాలా వరకూ టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభమయ్యాయని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. అమరావతిలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు మంత్రి నారాయణ..ఏడాదిలోగా అధికారుల నివాసభవనాలు పూర్తి చేస్తామని...ఏడాదిన్నరలోగా ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లే అవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు.

## అమిత్ షాను మోడీ కట్టడి చేయాలి

మొదటిపేజీ తరువాయి

వక్ఫ్ చట్టంపై నిరసనలు పలు చోట్ల ఉద్రిక్తతలకు , మితిమీరి హింసాకాండకు దారితీయడం, ఘర్షణలలో పలువురు మృతి చెందడం జరుగుతోంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల నుంచి హిందూ వర్గాలు పారిపోతున్నారనే వార్తలు వెలువడుతున్నాయి. బంగ్లాదేశీ దుండగులు ఇక్కడికి ప్రవేశించేలా అరాచకం సృష్టించేలా చేసేందుకు కేంద్రం ఫక్కా వ్యూహం పన్నిందని తమకు సమాచారం అందిందని మమత ఇమామ్‌ల సమావేశంలో తెలిపారు.ఇమామ్‌లు సామరస్య స్థాపనకు సహకరించాల్సి ఉందన్నారు. విద్వేష ప్రచారాలకు మోసపోవద్దని కోరారు. వక్ఫ్ చట్టాన్ని తమ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా సవాలు చేస్తుందని, ఇందుకు ఎంత దూరం అయినా వెళ్లుతుందని, ముస్లింలకు న్యాయం జరిగేలా చేస్తుందని హామీ ఇచ్చారు. ముస్లింలు శాంతియుత నిరసనలకు దిగేలా చూడాల్సి ఉందని ఆమె ముస్లిం మత పెద్దలకు సలహా ఇచ్చారు. ఇక ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్ షాను కట్టడి చేయాల్సి ఉందని, ఆయన ఆడింది ఆట పాడింది పాటగా సాగితే పరిస్థితి దిగజారుతుందని మమత హెచ్చరించారు.దేశ సరిహద్దులను కాపాడేది బిఎస్ఎఫ్ , మరి బంగ్లాదేశ్ నుంచి ఇటీవలి కాలంలోనే ఎక్కువగా చొరబాట్లు జరుగుతున్నాయి. ప్రత్యేకించి అల్లరి మూకలు ఇక్కడికి చేరుకుని తమ హింసాకాండ సాగించేలా , వారికి ఓ విధంగా అన్నింటికీ లైసెన్స్‌లు ఇచ్చినట్లు భావించాల్సి వస్తోందని , తనకు దీనికి సంబంధించి సమాచారం అందిందని మమత తెలిపారు. సరిహద్దుల నుంచి అల్లరిమూకలను ఇక్కడికి రాకుండా చేయాల్సిన బాధ్యత కేంద్రంపై లేదా? అని ప్రశ్నించారు. బిజెపి అనుసరించే విభజించు పాలించు విధానంలో అంతర్భాగమే వక్ఫ్ చట్టానికి సవరణలు అని, ప్రజలంతా కూడా ఈ విభజన విద్వేషపూరిత చర్యలను తిప్పికొట్టాల్సి ఉందని తెలిపారు.


## గోవుని-గోవిందుని-రాజకీయానికి వాడిన వాడు ఎవ్వరు బాగుపడలేదు:పులివర్తి నాని..

మొదటిపేజీ తరువాయి


కరుణాకర్ రెడ్డి ఛైర్మన్ గా ఉన్నప్పుడు పురుగులు పట్టిన పశువుల దాన , కాలం చెల్లిన మందులను వాడారని,పాచి పట్టిన నీటిని గోవులకు అందించి వాటిచావుకుకారణమయ్యారని,యర్రావారిపాళ్యం లో ఆవులు లేనప్పటికీ పశువుల దాన కొనుగోలు చేసినట్లు డబ్బులు కాజేశారు. కల్తీ నెయ్యి రివర్స్ ట్రెంటరింగ్ పేరుతో కోట్లు దండుకొని... నాణ్యతలేనిఅన్నప్రసాదాలను, లడ్డూలను భక్తులకు అందించివారిమనోభావాలనుదెబ్బతీశారనితెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో చంద్రగిరిలో జరిగిన లోకల్ బాడీ ఎన్నికలసమయంలో పవిత్రమైన తిరుమల లడ్డూలను పంపిణీ చేస్తే కరుణాకర్ రెడ్డి నోరు మెదపలేదు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి హిందూ సాంప్రదాయాన్ని పాటిస్తూ టీటీడీకి డిక్లరేషన్ ఇచ్చి మొక్కులుతీర్చుకున్నారు.నువ్వు టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడే మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఏనాడైనా డిక్లరేషన్ ఇచ్చారా! బ్రహ్మోత్సవాల సమయాలలో సాంప్రదాయబద్ధంగా సతీసమేతంగా వచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారా!అప్పుడు కరుణాకర్ రెడ్డి నోరు మెదపలేదే.మీరు గోశాలలో చేసిన అక్రమాలు, అన్యాయాలపై సాక్షాలు మా దగ్గర ఉన్నాయని మీ హయాంలో తప్పులు జరగలేదని నువ్వు నిరూపించగలవాఅని అన్నారు.టిడిపి పార్టీ అన్ని కులాలకు సముచిత గౌరవం ఇస్తుందిఅని ఆయన అన్నారు.

## పలాసలోభూ అక్రమాలపై తహసిల్దార్ కు ఫిర్యాదు

ప్రజాభూమి పలాస:



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 31 వ వార్డులలో గత ప్రభుత్వ హయాంలో అక్రమనకు గురైన ప్రభుత్వ భూములు తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని దేశం నేతలు డిమాండ్ చేస్తూ పలాస తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ దేశ అధ్యక్షులు బద్ద నాగరాజు మాట్లాడుతూ సూది కొండ ఏరియా పురుషోత్తపురం సర్వే నెంబరు 346లో సచివాలయం వెనుక భాగం సుమారు 80 సెంట్లు ప్రభుత్వ భూమి అవార్డు కౌన్సిలర్ ప్రతినిధి సృష్టి గోపి ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైందని గుర్తించామని అన్నారు దీనిని ప్రభుత్వ పరం చేయాలని వారు కోరారు అదే విధంగా మున్సిపాలిటీ వ్యాప్తంగా చెరువులు కాలువలు స్మశానాలు వరద పట్టీలు కూడా ఆక్రమణకు గురయ్యాయని వీటిపై దర్యాప్తు చేయాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు అత్యంత విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి విస్తలివిడిగా అమ్మకాలు చేశారని ఆరోపించారు ఈ విషయమై అధికారులు పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



అక్టోబర్,



ప్రజాభూమి





## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం డి ముస్తఫా మరణం విచారకరం.

ప్రజాభూమి, వి.ఆర్.పురం

కూనవరం మండలవాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి ముస్తఫా విశాఖపట్నంలో వృద్ధాప్యంతో బాధపడుతూ మృతి చెందటం విచారకరం అని, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు అన్నారు. ఆయన మరణ వార్త విని రెండు మండలాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు బుధవారం వి ఆర్ పురం తెలుగుదేశం పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు. కూనవరం పంచాయతీ తొలి సర్పంచ్ ఆయన, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కు అత్యంత సన్నిహితుడు ముస్తఫా, పార్టీలకు అతీతంగా ఏజెన్సీ మండల అభివృద్ధి కోరుకొనే వ్యక్తి ఆయన ముస్తఫా మృతి పట్ల వివిధ రాజకీయ ప్రక్షాళనకు చెందిన నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బొర్రా నరసింహ రావు, ముత్యాల జల బాబు, సర్ఫరాజ్, మల్లిఖార్జున రావు సిద్దు, నరేష్, శంకర్, మోదుగు వెంకన్న బాబు, చక్రపాణి, బాబూరావు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాత్రావులపల్లి లో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

ప్రజా భూమి జగ్గంపేట



జగంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాత్రావులపల్లి గ్రామంలో %చీ=×% కల్లేపల్లి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ విదేశాల్లో స్థిరపడి పుట్టిన ఊరు పై మమకారంతో రాజేష్ సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలను చేస్తున్నారు అని అన్నారు. అనంతరం సీనియర్ క్రికెట్ ప్లేయర్లను, గ్రామానికి చెందిన ప్రముఖులను ముఖ్య అతిథులను సాలువాల్తో సత్కరించి మేమెంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిన్నాల శంకర్, ముసిరెడ్డి నాగేశ్వరావు, సుంకర సీతారామయ్య, గ్రామ అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, అడబాల వీరబాబు, నార్ల దినేష్, దాడి మణికంత, తోట సంతోష్, వేణుమ్ రాంబాబు, ఏనుగుల రాజా, అల్లం బాలాజీ, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను ఇతరులు పాల్గొన్నారు



## కాత్రావులపల్లి లో ఘనంగా ఏడవ పౌష్టికాహార పక్షోత్సవం

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట మండలంలోని కాత్రావులపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు ఏడవ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారం స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. వాటిని సిడిపిఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు చిన్నారులకు సిడిపిఓ చేతుల మీదుగా అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా సిడిపిఓ ఎం పూర్ణిమ మాట్లాడుతూ ఏప్రిల్ 8వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలను జగ్గంపేట ,గండేపల్లి,కిర్లంపూడి మండలాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా బుధవారం కాత్రావుపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందన్నారు.గర్భిణీ గా ఉన్నప్పటి నుండి 270 రోజులు(9వ నెల) బిడ్డకు 2 సంలు వచ్చేవరకు(365o365) 1000 రోజులలో సరైన పోషణ లేక పోవడం వల్ల కలిగే పర్యవసానాలు తల్లి మరియు బిడ్డకు అందే పోషణ మరియు ఆరోగ్యం సంరక్షణ పట్ల వివరించారు.



2 సం లోపు పిల్లలకు పోషణ సరిగా లేకపోతే వారు రక్తహీనత కు గురై,పోషకాహార లోపిస్తుందన్నారు.
గర్భిణీ గా ఉన్నప్పటినుండి ఆకుకూరలు,నారింజ రంగు కూరగాయలు పండ్లు అదేవిధంగా పాలు, గుడ్లు వారంలో 6 సార్లు తీసుకోవాలన్నారు. తినే ఆహారంలో చిరుధాన్యలు, మునగాకు / మునగా కు పొడి,కరివేపాకు పొడి ఉండేలా చూసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రం లో గర్భవతులు కు ఇచ్చే అదనపు ఆహారాన్ని వారు మాత్రమే తినాలన్నారు. కనీసం 4 సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని,ఐరన్,ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలన్నారు.గర్భిణీ గా ఉన్నప్పుడు పోషన్ ట్రాకర్ లో తమంతట తాము గా నమోదు చేసుకోవచ్చని మొబైల్ లో %బూ=% ద్వారా పోషన్ ట్రాకర్ లో లాగిన్ అయ్యి అందుబాటులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎంచుకొని రిజిస్ట్రేషన్ ఫారం సమర్పించాలన్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఉన్నామని సెల్ ఫోన్, టీవీ వద్దు పిల్లా పాప పోషణ ముద్దు, పిల్లలకు చాక్లెట్స్,బిస్కెట్ వద్దు, నువ్వులు బెల్లం తో చేసినవి పెట్టాలన్నారు.సాయం కాలం బయట ఆటలు ఆడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత,స్కూల్ హెచ్ఎం, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు..

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలి

ప్రజా భూమి పెద్దాపురం

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఎంఇఒ వైఆర్కె.చౌదరి అన్నారు. మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేలా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, సౌకర్యాలు, విద్యా బోధన, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై ప్రజలకు వివరించారని తెలిపారు. పాఠశాలల పరిధిలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ఫణికుమార్, జిపిఎ.రాజు, ఉపాధ్యాయులు ఎంఎంకెవి.ప్రసాద్, వై.ఏసుకుమార్ పాల్గొన్నారు.



## రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్భర పరిస్థితులు: కనీస సౌకర్యాలు లేవు, తగిన సిబ్బంది లేరు

**దాతలిచ్చిన ఐస్ కేస్ లు , వెంటిలేటర్లు సైతం వాడడం లేదు**
**ప్రయివేటు హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ లేనందువల్లే ఒపి పెరిగింది**
**సీరియస్ కేసులను కాకినాడ పంపే లోపే ప్రాణాలు పోతున్నాయి**
**ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని సౌకర్యాలు కల్పించాలి**
**తగిన సిబ్బంది నియామకంలో శ్రద్ధ వహించాలి**
**రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో పడకేసిన ప్రజా వైద్యం**
**పట్టించుకోని అధికారులు**
**ప్రభుత్వాసుపత్రి సందర్శనలో మాజీ ఎంపీ వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భరత్ రామ్ విమర్శ**





ప్రజా ప్రజా ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ బుధవారం డిమాండ్ చేసారు. చుట్టుపక్కల ఎన్నో ప్రాంతాలనుంచి నిత్యం ఎన్నో కేసులు వచ్చే ఈ ఆసుపత్రిలో కనీస సదుపాయాలు లేకుంటే ఎలాగని ఆయన ప్రశ్నించారు. బుధవారం ఉదయం ఆయన స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించి, ఆయా వార్డుల్లో పరిస్థితులను పరిశీలించారు. పలు సమస్యలను గుర్తించారు. సిబ్బందిని కూడా పలు విషయాలపై ప్రశ్నించారు. అనంతరం ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవన్న విషయాన్ని స్పష్టంగా గమనించామని అన్నారు. అందుకే ఇక్కడకు వచ్చిన కేసులలో 60 శాతం విఫలమవుతున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో 500నుంచి 600ఒపి వచ్చేదని, ఇప్పుడు 1500 నుంచి 1600 కన్పిస్తోందని భరత్ వాపోయారు. అసలు ఎందుకు ఒపి పెరిగిందని కూడా ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమని అన్నారు. ప్రయివేటు హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ లేదని పోండి అని పంపించేయడం వల్లనే ప్రభుత్వ ఆసుపత్రికి ఒపి హెచ్చిందని ఆయన అన్నారు. గతంలో ఎంతో ఉన్నతంగా అమలుచేసిన ఆరోగ్యశ్రీ ఆపేయడం దారుణామన్నారు. పైగా ప్రభుత్వ ఆసుపత్రిలో 500బెడ్స్ ఉంటె 1500ఒపి వస్తే, ఎలా చూస్తారని భరత్ నిలదీసారు.

ఎవరినైనా ఇక్కడ చేరిస్తే, సీరియస్ గా ఉందని, కాకినాడ తరలిస్తున్నారని ,అలాంటప్పుడు మార్గం మధ్యంలోనే ప్రాణాలు కోల్పుతున్న సందర్భాలున్నాయని భరత్ ఆవేదన చెందారు. గర్భవతులు చేరితే, వాళ్ళను లేబర్ రూమ్ కి కూడా తీసుకెళ్లడం లేదని, ఫలితంగా బెడ్ మీదే ప్రసవం అయిపోతున్నాయని , నిన్న రాత్రి కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన ఆవేదన చెందారు. మార్చురీలో కూడా దాతలు ఇచ్చిన ఐస్ కేసులున్నా సరే, అక్కడున్న రెండో మూడో తప్ప మిగిలినవి వాడడం లేదని, అలాగే వెంటిలేటర్లు కూడా దాతలు ఇచ్చినవి ఎన్నో ఉన్నప్పటికీ, కొన్ని మాత్రమే వాడుతున్నారని భరత్ వాపోయారు. పోస్ట్ మార్టం కోసం వస్తే, కనీసం లంచం తీసుకునే పరిస్థితులు దాపురించాయని భరత్ ఆరోపించారు. పిర్యాదు చేసిన ఫలితం లేక లంచం ఇచ్చి పోస్ట్ మార్టం చేయించుకునే దుస్థితి నెలకొందన్నారు.

రోడ్డుపై పడిన ఒక ముసలాయన పడివుంటే, ఒక బాధ్యత గల పౌరుడు ఆసుపత్రికి తీసుకెళ్తే, అక్కడ విద్యుత్ సరఫరా లేదని, అదంతా వీడియో తీసి పంపిస్తే, ఆ వీడియోలో పరిశీలిస్తే, మరో ఇరవై మంది పరిస్థితి కూడా మరింత దుర్భరంగా ఉందని భరత్ అన్నారు. మేము వస్తున్నామని తెల్సి వార్డుల్లో శుభ్రం చేయడం, కరెంట్ పునరుద్ధరించడం చేసారని ఆయన అన్నారు. ఇప్పుడే ఇంతదారుణంగా ఉంటె, మిగిలిన సమయంలో ఎంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అర్ధం చేసుకోవాలన్నారు. ఇక్కడ బతికేవాళ్లు మనుషులా కాదా అని భరత్ ప్రశ్నించారు. అసలు ఈ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటోందని భరత్ నిలదీశారు. ఇక్కడ ఉన్న సౌకర్యాలు ఏమిటి, ఇంకా ఏమి కల్పించాలి, దానికి తగ్గ డాక్టర్లు ఉన్నారా లేదా, తగినంత స్టాఫ్ ఉన్నారా లేదా అనే విషయాలు కూడా రివ్యూ చేయకుండా నిర్లక్ష్యంగా ఉండడం దారుణమని భరత్ అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందులపై , సమస్యలపై వీడియోలు చేసేది రాజకీయ ప్రయోజనాల కాదని, పేషంట్ల కు మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికేనని ఆయన స్పష్టంచేసారు. దీనిపై విజిలెన్స్ ఎంక్వైరీ వేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భరత్ డిమాండ్ చేసారు.

జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్నపుడు కరోనా సమయంలో పడిన ఇబ్బందులు గమనించి ఆసుపత్రిలో పరిస్థితులు మెరుగు పరచడం కోసం చర్యల్లో భాగంగా మెడికల్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని భరత్ పేర్కొన్నారు. దాన్నుంచి తరువాత స్టెప్ వేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది లేదా అని ఆయన ప్రశ్నించారు. ఎందుకంటే

వీడియో తీసిన వీరా అనే యువకుడు మాట్లాడుతూ ఒక ముసలాయన రోడ్డుమీద పడివుంటే, ఆటోలో తీసుకొచ్చి చేర్చమని, స్రేచర్ మీద పడుకోబెట్టి కుట్లు వేసే రూమ్ కి తీసుకెళ్లారని, అయితే అక్కడ కూడా విద్యుత్ లేదని చెప్పాడు. 500 పడకల ఆసుపత్రి అయినందున ఇక్కడ 24గంటలూ కరెంట్ ఉండాలని, కనీసం జనరేటర్ కూడా లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## మానవత్వాన్ని చాటుకున్న- టీం మణికర్ణిక, తల్లి తండ్రులను వదిలేయకండిబీ గున్నాబత్తుల అనూష

**వృద్ధునికి అండగా జగ్గంపేట ఒఱ రఘునాథ రావు**
**ఆశ్రయాన్ని కల్పించిన సాధ్య హోమ్ ఆఫ్ హోప్ ఆదరణ ఆశ్రమం పెద్దాపురం**








ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేటకు గ్రామానికి చెందిన పొన్నగంటి శివరామ కృష్ణ వయస్సు 79 అనే వృద్ధుడిని కన్న బిడ్డ పట్టించుకొకుండ తన భార్యకి ట్రాన్ఫర్ రావడంతో తండ్రికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒంటరిగా వదిలి వెళ్లిపోవడం జరిగింది....అద్దె ఇంటి వారు ఇతని అనారోగ్య పరిస్థితి కారణంగా ఇళ్ళు కాలిచేయించేయడంతో దిక్కుతోచని స్థితిలో జగ్గంపేటలో శ్రీనివాస మొబైల్స్ దగ్గర అరుగు మీద తాళదాచుకునే వారు అసమీపంలో ఉన్న షాప్స్ వాళ్ళు అతనికి ఆహారాన్ని అందించే వారు ఎండకు వానకు 3 నెలలు రోడ్డు మీద ఉండే వాడు. మణికర్ణిక టీం సభ్యులు పెద్దాయన దగ్గరకి వెళ్ళి పరిస్థితి చూసి చెలించిపోయారు వెంటనే అతనికి ఆశ్రయాన్ని కల్పించాలి అని నిర్ణయించుకొని జగ్గంపేట si రఘునాథరావు దృష్టికి సమస్యను తీసువెల్లి అయన సహకారంతో వృద్ధునికి నూతన దుస్తులు మరియు అవసమైన వస్తువులు కొనిఅతన్ని పరిశుభ్రంగా తయారు చేసి కాలుకి ఉన్న గాయానికి ప్రధమ చికిత్స చేసి పెద్దాపురం లో ఉన్న సాధ్య ఫౌండేషన్ ఆదారణ ఆశ్రమం వారితో మాట్లాడి అక్కడకి తీసువెల్లి జాయిన్ చేయ్యడం జరిగిందిఈ కార్యక్రంలో ఆధారణ ఆశ్రమం నిర్వాహకులు చందు,మణికర్ణిక టీం అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష టీం సభ్యులు శ్రీను,మణికంత,రాజేష్,పాలూరి రమేష్,పీలా మణికంత,చిన్ని,రమేష్,గొల్లం సత్యనారాయణ పాల్గొన్నారు

## "గట్టి" కుటుంబానికి ఎంపీ పురందేశ్వరి పరామర్శ

ప్రజా భూమి కడియం (తూర్పు గోదావరి)



పితృ వియోగంతో బాధపడుతున్న కడియం మండలం బుర్రిలంక కు చెందిన మాజీ సర్పంచ్ గట్టి నరసయ్య,గట్టి సుబ్బారావు కుటుంబ సభ్యులను రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి బుధవారం పరామర్శించారు. తొలుత దివంగత గట్టి సత్యన్నారాయణమూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. సత్యనారాయణమూర్తి రాజకీయంగా ఎందరికో ఆదర్శనీయులని కొనియాడారు.సుదీర్ఘ కాలం రాజకీయాల్లో నిజాయితీగా సేవలందించారని, ఆయన స్ఫూర్తి తో ఆయన కుమారులు కూడా ప్రజాజీవితంలో కొనసాగడం అభినందనీయం అన్నారు.గట్టి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె వెంట కూటమి నాయకులు ఆకుల శ్రీధర్, మార్గాని సత్యనారాయణ, పుల్లా రామారావు, రత్నం అయ్యప్ప, గెడ్డం శివ, పంతం గణపతి, పాటం శెట్టి సూర్యచంద్రరావు, బరుసు సుబ్రమణ్యం, మల్లు శివ తదితరులున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది : ఎమ్మెల్యే బండారు

ప్రజా భూమి రావులపాలెం (కోనసీమ)




ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఎమ్మెల్యే సత్యానందరావు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజలు వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతులపై స్పందించి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని నేటి ప్రజాదర్బార్ లో 292 వినతులు వచ్చాయని తెలిపారు.వాటి పరిష్కారం కోసం వినతులను ఆయా శాఖ అధికారులకు పంపుతామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ పేదలను మోసం చేసి ఇచ్చిన ఇళ్ల పట్టాలపై అధికంగా వినతులు,ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. త్వరలోనే ప్రజలు చేసుకున్న అర్జీలను పరిష్కరించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకఅష్ణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరిస్తాం

## రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని రాష్ట్ర చైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. మండలం,లోని బూసరాజుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రమంత్రి లోకేష్ ఆదేశాల మేరకు సోమవారం గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఈ గ్రీవెన్స్కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, ఆర్%ఆ% ఆర్ మరియు పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై వినతులు అందజేశారు ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, మొడీయం సింగరాజు, పసుమర్తి భీమేశ్వరరావు,గుబ్బ రాంబాబు, పాయం అరుణ్ కుమార్,చోడెం అర్జున్, బడిశా ముత్యాలరావు, చోడెం ప్రసాద్, సుంకర వెంకట్రావు, కసిక రాజు,గంటా సతీష్, మడకం రామకృష్ణ,తెల్లం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట రక్షణ చర్యలను చేపట్టాలి

## మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



అకాల వర్షాలు వలన పంటలకు నష్టం కలగకుండా రక్షణ చర్యలను మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు రైతులకు సూచించారు. స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలం పరిధిలో 18 ఎకరాలలో పూత దశను దాటిన మొక్కజొన్న పంట అకాల వర్షం, గాలి ఎక్కువగా వీయడం వలన మండలంలో తొమ్మిది రైతు సేవా కేంద్రాల పరిధిలో నేలకు ఒరిగిపోయిందని తెలిపారు. అదేవిధంగా వేరే ఇతర పంటలుకు ఏమన్నా నష్టం జరిగి ఉన్నట్లయితే రైతులు తప్పనిసరిగా ఆయా రైతు సేవా కేంద్రాల సహాయకులకు వెంటనే సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు. అదేవిధంగా ఇటీవల అకాల వర్షాలు వస్తున్నందున రైతులు కోతకోసిన మొక్కజొన్న కండెలు, వేరుశెనగ వంటి పంటలను సురక్షితమైన ప్రదేశాలలో నిల్వ ఉంచుకోవడం, వర్షాల వలన పంట తడవకుండా బరకాలు కప్పుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం నేల వారిన మొక్కజొన్న పంట ప్రాథమిక అంచనాలు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు, ఆదేశాలు వచ్చిన వెంటనే నష్టపరిహారం అంచనాలు గ్రామాల వారిగా తయారుచేసి నష్టపరిహారం కొరకు పై అధికారులకు నివేదిక పంపించడం జరుగుతుందని ముత్యాలరావు తెలిపారు

# జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి నవభారత్ మౌలిక సామాగ్రి పంపిణీ

ప్రజాభూమి, జీలుగుమిల్లి




మండల కేంద్రం ప్రభుత్వాసుపత్రికి జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ (ఏఎస్ చౌదరి ఫౌండేషన్ సిఎస్ఆర్ యాక్టివిటీ-ఎన్ బి ఎల్ ) ఫ్యాక్టరీ మౌలిక సామాగ్రి అందించి తన సేవా గుణాన్ని చాటుకుందని డాక్టర్ గాయత్రి అన్నారు. బుధవారం నవభారత పామాయిల్ ఫ్యాక్టరీ పి ఆర్ ఓ ఏవి రాఘవరావు రూ. 5.00 లక్షలు విలువైన (కంప్యూటర్, ఏసి, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్లు) అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం ఉచితంగా సామాగ్రి అందజేయడం పట్ల పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్యాక్టరీ పిఆర్వో ఏవి రాఘవరావు మాట్లాడుతూ ఎస్ ఎస్ చౌదరి ఫౌండేషన్ పోలవరం నియోజకవర్గంలో రూ 45.00 లక్షల రూపాయలు విలువైన సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించిన తెలిపారు. జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి గత సంవత్సరం కూడ రూ. 5.5 విలువైన సామాగ్రిని అందించినట్లు తెలిపారు. నవభారత్ పామాయిల్ యాజమాన్యం రైతుల సంక్షేమమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పామాయిల్ రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, గారపాటి శ్రీను, కోలా లక్ష్మణ్, కొర్ల సత్యనారాయణ, ఆసుపత్రి సిబ్బంది కూరం ప్రసాద్, మంగ పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేయాలి


ప్రజాభూమి,వి ఆర్.పురం.



గ్రామంలో విద్యార్థుల సంఖ్య తొ సంభందం లేకుండా మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి యన్ జగదీష్ ప్రభుత్వాన్ని కోరారు. విద్య సంస్క్రణల్లో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు వల్ల విద్యారంగంలో నష్టాలను అరికట్టుటకు రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు వి ఆర్ పురం మండలం కుందులూరు పంచాయితీ సర్పంచ్ బంధం జయ కు యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి యన్ జగదీష్. యూటీఎఫ్ సభ్యులు యన్ ప్రసాద్, యం వీరయ్య బుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే గ్రామ పంచాయతీలో విద్యార్థుల సంఖ్య 60 కు మించి ఉంటే పాఠశాలను మోడల్ ప్రైమరీ స్కూల్ గా ఏర్పాటు చేసి తరగతికి ఒక టీచర్ కేటాయిస్తామని ఉత్తర్వులు పేర్కొన్నారనీ అన్నారు. తల్లి దండ్రులు కోరితే 45 మంది విద్యార్థులు ఉన్నచోట కూడా మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు, కానీ అదే పంచాయితీలో ఉన్న పాఠశాల నుండి 3,4,5 తరగతులను తరలించి మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు దూరంగా ఉన్న పాఠశాలకు వెళ్ళ లేక డ్రాపౌట్ అయ్యే పరిస్థితి ఉందని విద్యకు దూరమయ్యే పరిస్థితి వస్తుందని తెలియ జేశారు. యూ పి స్కూల్ లో 6,7,8 తరగతులు సమీప పాఠశాలకు తరలించేందుకు ప్రభుత్వం యోచిస్తుందని తెలియ జేశారు.దిని వలన విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం పునర్ ఆలోచించి ప్రతి గ్రామంలో విద్యార్థుల సంఖ్య తొ సంభందం లేకుండా మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 1బీ20 నిష్పత్తి లో ఉపాధ్యాయులను నియమించి ప్రాథమిక పాఠశాలలను యథ తదంగ కోసాగించాలనీ, 6,7,8 తరతులలో 60 దాటి ఉంటే ఉన్నత పాఠశాల గా అప్గ్రేడ్ చేయాలి అని కోరారు. అక్కడ స్కూల్ అసిస్టెంట్లను నియమించాలి అని కోరారు.

# రావికంపాడు విద్యార్థులకు గేట్ 2025 చైర్మన్, ఢిల్లీ ఐఐటి ప్రొఫెసర్ జి ప్రకాష్‌కు అభినందనలు

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలు,విద్యా ప్రగతిని వివిధ మాధ్యమాల ద్వారా, తెలుగు ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వరరావు ద్వారా గుర్తించిన ఢిల్లీ ఐఐటీ ప్రొఫెసర్,గేట్ 2025 చైర్ పర్సన్, ప్రొఫెసర్ శ్రీ జి. విజయ్ ప్రకాష్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. నేను ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వం డిగ్రీ కళాశాలల యందు తెలుగు మీడియం లోనే చదివాను. నేను ఈ ఉన్నత స్థాయికి వెళ్ళడానికి కారణం ఇష్ట పూర్వకంగా చదివాను. మీరు కూడా ఇష్టంగా చదివి మీ కలలను నెరవేర్చుకోవాలని, సమాజ శ్రేయస్సు , కుటుంబ హితం కోరుకోవాలని ఆశీస్సులు అందజేసారు. ప్రొఫెసర్ అభినందనలకు ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు, కమిటీ చైర్మన్ బేతిన శ్రీను,సర్పంచ్ వేముల నాగేశ్వరరావు,యం.పి.టి.సి కనుమూరి అంజిరెడ్డి , ఉపాధ్యాయులు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారుల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబడతా- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ మహేష్ కుమార్.**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాబడతానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. దెందులూరు మండలం సోమవరప్పాడులో రూ.74 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు, సిమెంటు రోడ్డును, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. అంతకు ముందు సోమవరప్పాడు ప్రధాన కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ గ్రామంలో రహదారి అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు సోమవారప్పాడు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై పూలవర్షం కురిపించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం పెదవేగి మండలం గోపన్నపాలెం నుండి రామసింగవరం వరకు రూ.3 కోట్లతో నిర్మిస్తున్న రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం పరిధిలోని సమస్యలను తాను, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అని, ప్రజలకు తన వంతు సేవలు అందిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని విస్మరించడంతో ఐదేళ్లపాటు ప్రజలు నరకం చవి చూశారని ఎంపీ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టిందని, ఫలితంగానే పల్లెల నుంచి పట్టణాల వరకు రహదారులు నూతన శోభను సంతరించుకుంటున్నాయని ఎంపీ వెల్లడించారు. మిగిలిన రహదారులను కూడా రానున్న రోజుల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సోమవరప్పాడు రహదారిని రూ.74 లక్షలతో అభివృద్ధి చేయటం జరిగిందని, అలాగే గోపన్నపాలెం నుంచి రామసింగవరం వరకు రూ.3 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో దెందులూరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆయా సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



ప్రజా సమస్యలేవైనా పరిష్కరించేంత వరకూ విశ్రమించేదే లేదని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బుధవారం ప్రజా వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే చంటి,వారి సమస్యలను సావధానంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నానన్నారు. దీంతో నియోజవర్గంలో గత ప్రభుత్వ అలసత్వంతో, నిర్లక్ష్యంతో తిష్టవేసిన సమస్యలన్నీ పరిష్కారమవుతూ వస్తున్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్ ఏప్రిల్ 1 నుంచి జూలై 31వరకు బుకింగ్ నమోదు..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



దీపం-2 కింద రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి జూలై 31 వ తేదీ వరకు ఈ ఉచిత రెండో సిలిండర్‌ను బుక్ చేసుకోవల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. అయితే మొదటి విడత 2024 నవంబర్‌లో మొదలై ఈ ఏడాది మార్చి 31తో ముగిసిందన్నారు. ప్రస్తుతం రెండో విడత ఏప్రిల్ 1 నుంచి మొదలైందని, ప్రతీ నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. దీపం-2 పథకం కింద రెండో విడతలో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుంటే.. రెండు రోజుల్లో సిలిండర్ ఇంటికి డెలివరీ చేస్తారన్నారు. మొదట లబ్ధిదారులు డబ్బులు చెల్లిస్తే. ఆ తర్వాత 48 గంటల్లో ఆ డబ్బును ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేస్తుందన్నారు. ఒకవేళ ఏవైనా సమస్యలు వస్తే, పౌరసరఫరాల శాఖ, గ్యాస్ ఏజెన్సీలు వెంటనే పరిష్కరిస్తాయన్నారు. ఒకవేళ గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోతే, వినియోగదారులు ఫిర్యాదు చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దీనికి సంబంధించి ఏమైనా అనుమానాలుంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునన్నారు. ఇంకనూ ఎవరైనా లబ్ధిదారులు సంబందిత గ్యాస్ ఏజెన్సీలో ఈకేవైసీ చేసుకోకపోయినా, బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం కాకపోయినా, ఆధార్ అప్ డేట్ చేయించుకోకపోయినా...వెంటనే చేసుకోవాలని తెలిపారు.

# మూడేళ్లలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**- చింతలపూడి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి పాల్గొన్న ఎంపీ మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి



సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రానున్న మూడేళ్లలో పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. గోద్రెజ్ కంపెనీ సమకూర్చిన రూ.10 లక్షల విలువైన పరికరాలను ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగిరిపల్లి పర్యటన సందర్భంగా చింతలపూడి ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వ వైఖరిని వెల్లడించారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని, ఫలితంగానే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఎంపీ పేర్కొన్నారు. ఏలూరు-జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు కోరుతూ ఇప్పటికే అధికారులు డిపిఆర్ (సమగ్ర పథక నివేదిక) ను ప్రభుత్వానికి సమర్పించారని ఎంపీ తెలిపారు. చింతలపూడి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేసినట్లు ఎంపీ స్పష్టం చేశారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆకాంక్షల మేరకు తాము పని చేస్తున్నామని ఎంపీ పేర్కొన్నారు. రాజకీయాలను ఎన్నికల వరకు పరిమితం చేసిన తాము కేవలం అభివృద్ధి పైన మాత్రమే దృష్టి పెట్టామని, సాధ్యమైనంత వరకు ఎక్కువ అభివృద్ధి పనులు పూర్తిచేసి రాను ఎన్నికల్లో తిరిగి ప్రజలను ఓట్లు అడుగుతామని ఎంపీ తెలిపారు. చింతలపూడి ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా వర్గోన్నతి కల్పించడానికి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఎనలేని కృషి చేస్తారని ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో 8 ఫ్యాక్టరీలు ఉన్నాయని, వాటి నుంచి సిఎస్ఆర్ నిధులు సాధ్యమైనంత ఎక్కువ రాబట్టి స్మశానాల అభివృద్ధికి కేటాయిస్తామని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, డి.సి.హెచ్.ఎస్ పాల్ సతీష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరావు, టిడిపి సీనియర్ నాయకుడు ముత్తారెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏలూరు నుండి విజయవాడ నాన్ స్టాప్ కొత్త అల్ట్రా డీలక్స్ సర్వీస్ ప్రారంభం..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏలూరు డిపో నుండి బుధవారం ఏలూరు నుండి విజయవాడ నాన్ స్టాప్ సర్వీస్ కొత్త అల్ట్రా డీలక్స్ సర్వీసును ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), విజయవాడ జోనల్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 12 కొత్త సర్వీసుల్ని కాకుండా అనేక కొత్త బస్సుల్ని ప్రారంభించడం జరిగిందని, ప్రతినిత్యం మా వద్దకు వచ్చే అనేకమంది ప్రజల విన్నపాలు మేరకు కొత్త బస్సులు ప్రారంభించడం జరుగుతుందని ప్రజలకు సరికొత్త బస్సులు, సరికొత్త రూట్లలో, మరిన్ని బస్సులు ఏర్పాటు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని జోనల్ చైర్మన్ లని ఏర్పరిచిన తర్వాత ఆర్టీసీ సర్వీసులను మరింత మెరుగుపరిచి మంచి సేవలు అందిస్తున్నామని భవిష్యత్తులో మరింత అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతామని చెప్పారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి తాను జోనల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జోన్ మొత్తం పర్యటిస్తూ నిరంతర అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తూ మరిన్ని కొత్త బస్సులు తీసుకురావడానికి, కొత్త సర్వీసులు ఏర్పాటు చేయడానికి తన వంతుకృషి చేస్తున్నానని, ఒకప్పుడు బస్సులు తిరగడానికి కూడా వీలు లేని రోడ్లపై ఈ రోజున గుంతలు పూడ్చి బస్సులు నడవడానికి మరింత మెరుగైన చర్యలు తీసుకోవడం జరిగిందని, శాసనసభ్యులతో కలిసి మరిన్ని సౌకర్యాలు ప్రజలకు అందే విధంగా తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి. మురళి, స్టేషన్ మేనేజర్ కుమారి,పి ఆర్ వో నరసింహం, అనేకమంది ఆర్టీసీ కార్మికులు, పలు ఆర్టీసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు..

# తమ అత్యుత్తమ మ్యూజిక్ ప్రదర్శించి భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ రికార్డులు నెలకొల్పాలి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.




మ్యూజిక్ ముద్దుబిడ్డలు పోలగాని విక్టర్ (రాంబాబు)తమ అత్యుత్తమ మ్యూజిక్ ప్రదర్శించి భవిష్యత్తులో మరెన్నో ప్రపంచ రికార్డులు అందుకోవాలని పలువురు సంగీత అభిమానులు కోరారు. గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన హలేల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ మ్యూజిక్ ప్రదర్శనలో తన మ్యూజిక్ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్నారు. మన ఏలూరు జిల్లా, ఏలూరు కాలనీకి ప్రాంతానికి చెందిన పాస్టర్. పోలగాని విక్టర్ ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో పాల్గొన్న 1046 మంది విద్యార్థులు గంట సమయంలో కీబోర్డు వాయించి తమ ప్రతిభను కనబరచుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్నారు. ప్రపంచ రికార్డు నెలకొల్పి ఈ బృందంలో వీరి మ్యూజిక్ను గుర్తించిన వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆనంద్ రాజన్ మరియు హల్లేలు మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకుడు అగస్టిన్ దండంగిలు వీరిరువురికి సర్టిఫికేట్లతోపాటు గోల్డ్ మెడల్స్ కూడా అందించడం జరిగింది. ఈ ఘనత సాధించిన పాస్టర్.పి.విక్టర్ ని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అభినందించి భవిష్యత్తులో అత్యుత్తమ మ్యూజిక్ను ప్రదర్శించి ఇలాంటి ప్రపంచ రికార్డులు మరిన్ని పొందాలని వారు కోరారు.

## పాత గయక్షేత్రంలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు
### - ఆలయ సహాయ కమీషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పాత గేయ క్షేత్రంలోఎండలు ఎక్కువుగా వుండడంతో ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన పాదగయా క్షేత్రం శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మరియు సహాయ కమీషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తెలిపారు. ఈ చలివేంద్రంలో మజ్జిగ, త్రాగునీరు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆలయ ఆవరణలో చలువపందిర్లు ఏర్పాటు చేశామన్నారు. 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆలయం కావడంతో రోడ్డుపై వెళుతున్న వాహనదారులు కూడా ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవచ్చుని ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు సహాయ కమీషనర్ కాట్నం జగన్మోహన శ్రీనివాస్, ఆలయ సిబ్బంది తెలియజేశారు. వేసవి కాలం ముగిసేవరకు ఈ చలివేంద్రం కొనసాగిస్తామన్నారు.

## ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు







ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ అగ్నిమాపక వారోత్సవాలు అగ్నిమాపక అధికారి డి.రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా జగయ్య చెరువులో గల రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ నందు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంట వండుతున్నప్పుడు గ్యాస్ వాడటంలో తీసుకోవాల్సిన చర్యలు అగ్ని ప్రమాదం జరిగితే ఎలా తప్పించుకోవాలో వెంటనే అగ్నిమాప సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తగు జాగ్రత్తలు తీసుకోవడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి డి.రామకృష్ణరాజు అగ్నిమాపక సిబ్బంది గృహిణిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తుని భాష్యం స్కూల్ నందు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి తుని



తుని భాష్యం స్కూల్ నందు ప్రిన్సిపల్ కె. చంద్రశేఖర్ హెచ్ఎం శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా సంవత్సరం ముగుస్తుంది. విద్యాసంస్థలు వార్షికోత్సవ సంబరాలతో సందడిగా కనిపిస్తున్నాయిఇందులో భాగంగా ఇవాళ కాకినాడ జిల్లా తుని భాష్యం స్కూల్ 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## హరే రామ్ మనవడు ప్రథమ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నబిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్.


ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం రూరల్ మండల బీజేపీ సీనియర్ నాయుకులు వెలుగూరి హరే రామ్ మనవడు "హరే రామ్ గుప్తా" ప్రథమ పుట్టినరోజు సందర్భంగా ఆ చిన్నారిని బిజెపి కాకినాడ జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ బుధవారం ఆశీర్వదించారు. ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో ఉన్న ఏలేశ్వరం రూరల్ మండల్ బిజెపి సీనియర్ నాయకుడు వెలుగూరి హరే రామ్ మనవడు పుట్టినరోజు వేడుకలు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటు కాకినాడ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు , ప్రత్తిపాడు మండల బీజేపీ అధ్యక్షులు ఊట వీరబాబు , ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ జి ఎస్ శ్రీనివాస్ , బుడంకాయల పేర్రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించిన దోషులను వెంటనే అరెస్టు చేయాలి
### జిల్లా అడిషనల్ ఎస్పీ ని కలిసి వినతి పత్రాన్ని అందించిన టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



శంఖవరం మండలం అన్నవరం పోలీసు స్టేషన్ లో కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్.పి. ని కలిసి శంఖవరం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహముకి చెప్పుల దండలు వేసిన సంఘటనపై తక్షణం దూసులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు . ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కలసి, దోషులను వెంటనే అరెస్టు చేయాలని విన్నపము అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు రాజాల చిట్టిబాబు, పులుగు యశ్వంత్, తటిపాక రాజేష్, కొవ్వాడ చిన్న, తాడి రాజు, గుద్దటి నూకరాజు పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ ని అవమానపరిచిన దోషులను వెంటనే గుర్తించి తక్షణమే శిక్షించాలి :వైసీపీ నేత మురళీరాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



శంఖవరంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండలు వేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎంఎంఆర్ ట్రస్ట్ అధినేత,నియోజకవర్గ వైసీపీ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో ఆయన నివాసం వద్ద స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శంఖవరంలో జరిగిన సంఘటన వంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి పోలీస్ అధికారులను నియమించి దోషులు ఎంతటి వాళ్ళయినా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవం

ప్రజాభూమి గండేపల్లి.





గండేపల్లి మండలం మల్లెపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు ఏడవ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4 మంది గర్భవతులు కి శ్రీమంతాలు 4 మంది చిన్నారులకు సిడిపిఓ చేతుల మీదుగా అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు...ఈ సందర్భంగా సిడిపిఓ ఎం పూర్ణిమ మాట్లాడుతూ ఏప్రిల్ 8వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలను జగ్గంపేట,గండేపల్లి,కిర్లంపూడి మండలాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా బుధవారం మల్లెపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందన్నారు.గర్భిణీ గా ఉన్నప్పటి నుండి 270 రోజులు(9వ నెల) బిడ్డకు 2 సం లు వచ్చేవరకు(365o365) 1000 రోజులలో సరైన పోషణ లేక పోవడం వల్ల కలిగే పర్యవసానాలు తల్లి మరియు బిడ్డకు అందే పోషణ మరియు ఆరోగ్యం సంరక్షణ పట్ల వివరించారు. 2 సం లోపు పిల్లలకు పోషణ సరిగా లేకపోతే వారు రక్తహీనత కు గుర్రై,పోషకాహార లోపిస్తుందన్నారు. గర్భిణీ గా ఉన్నప్పటినుండి ఆకుకూరలు,నారింజ రంగు కూరగాయలు పండ్లు అదేవిధంగా పాలు, గుడ్లు వారం లో 6 సార్లు తీసుకోవాలన్నారు.తినే ఆహారంలో చిరుధాన్యలు, మునగాకు / మునగా కు పొడి,కరివేపాకు పొడి ఉండేలా చూసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రం లో గర్భవతులు కు ఇచ్చే అదనపు ఆహారాన్ని వారు మాత్రమే తినాలన్నారు.

కనీసం 4 సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని,ఐరన్,ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలన్నారు.గర్భిణీ గా ఉన్నప్పుడు పోషన్ ట్రాకర్ లో తమంతట తాము గా నమోదు చేసుకోవచ్చుని మొబైల్ లో OTR ద్వారా పోషన్ ట్రాకర్ లో లాగిన్ అయ్యి అందుబాటులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎంచుకొని రిజిస్ట్రేషన్ ఫారం సమర్పించాలన్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఉన్నామని సెల్ ఫోన్, టీవీ వద్దు పిల్లా పాప పోషణ ముద్దు, పిల్లలకు చాక్లెట్స్,బిస్కెట్ వద్దు, నువ్వులు బెల్లం తో చేసినవి పెట్టాలన్నారు.సాయం కాలం బయట ఆటలు ఆడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగపార్వతి, ఏఎన్ఎం ,అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు..

## కూటమి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అధికారులు తూచా తప్పకుండా అమలు చేయాలి.

### ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ఏలేశ్వరంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వ్యవసాయం అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ సమావేశం బుధవారం ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి మాట్లాడుతూ కోటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వాటిని తూచా తప్పకుండా పాటిస్తూ అమలు చేయాలని కాకినాడ జిల్లా మండలాధ్యక్షుల సమైక్య అధ్యక్షుడు ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి అధికారులను ఆదేశించారు. మండలంలోని రూరల్ పంచాయతీలలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు . ప్రతి గ్రామపంచాయతీలో లింక్ రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణం పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం వీధిదీపాలను వెలిగింపజేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించడం తదితర అంశాలపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మండలంలోని వ్యవసాయ రంగాన్ని ఆధునిక పద్ధతుల ద్వారా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అండగా నిలవాలని ప్రకృతి వైపరీత్యాలలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో ప్రతి అధికారి బాధ్యత యూతం గా పని చేస్తూ ప్రజల మండలను పొందాలన్నారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటి అమలు తీరును క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి, లక్ష్మణరావు ఏలేశ్వరం టిడిపి మండల అధ్యక్షుడు సూతి బూరయ్య ఎంపీడీవో సూర్యనారాయణ డిప్యూటీ తహసిల్దార్ కుశరాజు ఏవో బి.జ్యోతి ఏపిఎం సరస్వతి ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి..

### విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి కృష్ణంరాజు

ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు





క్రీడలు మానసిక ఉల్లాసాన్ని యువతకు కలిగిస్తాయని వైసీపీ నేత,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు బుధవారం అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిశ ముదునూరి మురళి కృష్ణంరాజు హాజరై విజేత బహుమతులు ప్రదానం చేసారు.ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 26 టీమ్స్ తలపడగా మొదటి విజేతగా నిలిచిన సామర్లకోట టీంను అభినందించి గోల్డ్ మెడల్,షీల్డ్, మరియు 15000 రూపాయలు చెక్కును అందచేశారు.ద్వితీయ బహుమతి ఏలేశ్వరం టీంకి 10000 రూపాయలు సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, తృతీయ బహుమతి ధర్మవరం టీంకి 5000 రూపాయలు వూభా కృపావరం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్పూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వర రావు, జువ్వల దొరబాబు,యాళ్ల యేసు, జువ్వల ముసలయ్య,దడాల అప్పన్నబాబు,వెంటిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసిన వారిని క్షమించకూడదు.

### ఈ అవమానానికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ

ప్రజా భూమి శంఖవరం



కాకినాడ జిల్లా మండల కేంద్రమైన శంఖవరంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు కోరారు.కత్తిపూడిలో టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా శివ ఆధ్వర్యంలో సమావేశమైన దళిత నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు చేసిన అవమానం క్షమించరాని నేరం అన్నారు.వెంటనే నిందితులను అదుపులోని తీసుకుని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మి బాబు,ఆలపు సత్యనారాయణ, దువ్వాడ సాల్మన్ రాజు,బోడపాటి చంటి,గారా సూర్య నారాయణ,తాడి అప్పలకొండ,నందికోళ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలతో అభినందన సభ విద్యార్థినులకు ఘన సత్కారం

ప్రజాభూమి గండేపల్లి.





గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో హై స్కూల్ ప్లస్ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీలో 100% స్ట్రైక్ రేట్ సాధించారు.మల్లేపల్లి హైస్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి సుధా మాధురి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, విచ్చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్ష ఫలితాలలో హై స్కూల్ ప్లస్ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీసీలో 100% స్ట్రైక్ రేట్ సాధించడం చాలా సంతోషంగా ఉందని , మునుముందు కూడా,మిగతా సబ్జెక్టులలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సుధా మాధురి మాట్లాడుతూ గ్రామ పెద్దల సహాయ సహకారాలు ఉపాధ్యాయుల కృషి వల్ల ఉత్తమ ఫలితాలు సాధించామని అన్నారు. ఎన్ మౌనిక 879/1000 (బైపీసీ), వై కళ్యాణి 433/470 (ఎంపీసీ), ఎస్ కృపా లావణ్య 396/440 (బైపీసీ), అత్యధికంగా మార్కులు సాధించినట్లు సుధా మాధురి తెలిపారు. మల్లేపల్లి హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కంచర్ల సుబ్రమణ్యం మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ఎంపీసీ తో పాటు బైపీసీ లో కూడా 100% సైక్డ్ రేట్ సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులను ఘనంగా సత్కరించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాటేపల్లి భద్రం,టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తెలగరెడ్డి భద్రరావు, కొల్లి త్రిమూర్తులు, తెలగ రెడ్డి ప్రకాష్, బలిరెడ్డి శివ, దార్లంక శ్రీను, అర్జీ రామకృష్ణ, పిజిటి ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ పథకంపై శిక్షణ.

ప్రజాభూమి గండేపల్లి .

గండేపల్లి మండలం మురారి గ్రామంలో మండలం వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి ఆధ్వర్యంలో బుధవారం ప్రీ-మన్సూన్ డ్రై సోయింగ్ లో భాగంగా 32 రకాల కలిగిన విత్తనాలు కిట్లు 8కేజీలు/ఎకరానికి చొప్పున కొంగర కిషోర్ పొలంలో చల్లి తేలికగా దున్నడం జరిగింది. ఈ పద్ధతి లో నేల గుల్లబారి, నీటి నిల్వ సామర్థ్యం పెరిగి సంవత్సరం అంతా ఆదాయం తీ పాటు పశువులకు మేలైన పశుమేత లభిస్తుంది అని ఎల్ టి శ్రీలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ కాళిదాసు, జ్యోత్స్న, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మర్రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కి హాజరైన పిజెప సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లాపిఠాపురం జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జీ మర్రెడ్డి శ్రీనివాస్ కుమారుడు లక్షణస్వామి మరియు సింధూ వివాహ రిసెప్షన్‌కి మర్రెడ్డి శ్రీనివాస్ ఆహ్వానం మేరకు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసిమ జిల్లా ద్వారపూడిలోని తేతలి వారి కళ్యాణ మండపంలో జరిగిన రిసెప్షన్ కార్యక్రమానికి పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ (పిజెఏ) తరపున వేగా న్యూస్ ఛైర్మన్ & సిఈఓ శ్యాంప్రసాద్, సింహగర్జన పత్రిక సంపాదకుడు డా. సునీల్ కుమార్ యాంద్ర, మై టీవీ రిపోర్టర్ ఏ.లక్ష్మణస్వామి హాజరై నూతన వధూవరులు లక్షణస్వామి మరియు సింధూలను ఆశీర్వదించి, వారు ఏర్పాటు చేసిన ఆతిధ్యాన్ని స్వీకరించారు.

## గౌరవ గార్డెన్ వద్దనున్న పిడబ్ల్యుడి కాలనీలో పోషణ పక్షోత్సవాలు

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



అనంతపురం నగరంలో గౌరవ గార్డెన్ సమీపమున పి డబ్ల్యూ డి కాలనీ లో పోషణ పక్షోత్సవాలు బుధవారం నిర్వహించారు. గౌరవ్ గార్డెన్ వద్దనున్న పిడబ్ల్యూ డి కాలనీ నందు పోషణ పక్షోత్సవాలు అనే కార్యక్రమము నిర్వహించటం జరిగింది. ఇందులో డాక్టర్ రాంకుమార్, డాక్టర్ రఫీక్ లు మాట్లాడుతూ పోషకాలు లోపిస్తేనే అనేక జబ్బులకు దారి తీస్తుందన్నారు. కనుక పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల జబ్బులను అరికట్ట వచ్చును. రోడ్ సైడ్ ఫుడ్స్, జంక్ ఫుడ్ కాకుండా ఆకుకూరలు, కూరగాయలు, చిరుదాన్యాలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసము తీసుకోటం వల్ల పిల్లలు, గర్భవతులు, పాలిచ్చే తల్లులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని, వారి పోషణ స్థితి గతులు మెరుగుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో సూపర్ వేజర్ హేమలత, అనంతపురము అర్బన్ 1సెలెక్టర్ సి లక్షిదేవి, విజయకుమారి, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న నీరుగంటి వాణి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వృత్తివిద్య కోర్సు చదివి ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నీరు గంటి వాణి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సైనింగ్ స్టార్ అవార్డు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ అనూరాధా తెలిపారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాణి ల్యాప్ టాప్ అందుకున్నట్లు తెలిపారు. మృతి విద్య కోర్సు సిఈటి గ్రూపులో వాణి 1000 మార్కులకు గాను978 మార్కులు సాధించినట్లు తెలిపారు. కళాశాలలో మొదటి సంవత్సరం నుండి 309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 193 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ లో 225 మంది పరీక్షలకు హాజరు కాగా 150 మంది ఉత్తీర్ణులై 82.6% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు.వాణిని ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందించారు.

## దాడిలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని జి. గుడ్డంపల్లిలో బుధవారం జరిగిన దాడిలో గాయపడ్డ సుబ్బరాయప్ప మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుబ్బరాయప్పను నంజే గౌడ అనే వ్యక్తి మద్యం మత్తులో ఇటుక పెళ్ళతో తల మీద కొట్టగా బంధువులు చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సల కోసం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో సుబ్బరాయప్ప మృతి చెందారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు హిందూపురం రూరల్ యుపిఎస్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరి మధ్య ఎటువంటి కక్షలు లేవని, మద్యం మత్తులో జరిగినట్లు సమాచారం.

## ముగిసిన ఉరుసు ఉత్సవాలు
### సర్వమత సమ్మేళనంలో సర్వమత ప్రార్థనలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ సమీపంలో ఉన్న లేపాక్షి మండలం కల్లూర హజరత్ సయ్యద్ యూసుఫుల్లా షా ఖాద్రీ ఉరుసు మహోత్సవాలు ముగిశాయి. గత మూడు రోజులుగా ఎంతో వైభవంగా ఉరుసు ఉత్సవాలు నిర్వహించారు. మంగళవారం రాత్రి దర్గా పీఠాధిపతి హజరత్ మొహమ్మద్ రఫీవుల్లా షా కమల్ పోష్ ఖాద్రీ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీనాథ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విజయవాడకు చెందిన అహ్మద్ జానీ, మహమ్మద్ సుభాని, అశ్వర్థ నారాయణస్వామి, ఫాస్టర్ శీలం దాస్, ఏ సీ నాగరాజు, ఆదిమూర్తి, మహబూబ్ దౌలా, ఉమర్ ఫారూఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. తొలుత సర్వమత ప్రార్థనలతో సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, సర్వమత సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ శాంతితో జీవించాలి అన్నారు, కులాలు వేరైనా, మతాలు వేరైనా, పవిత్ర ఖురాన్, భగవద్గీత, బైబిల్ ఆయా మతాలకు సంబంధించిన పవిత్ర గ్రంథాలలో దేవుడు ఒక్కడేనని సూచించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ దేవుళ్ళు చూపించిన సన్మార్గంలో నడవాలని సందేశం ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన ఖవ్వాలి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హజరత్ షాబుద్దీన్, మహబూబ్ భాషా ఖాద్రీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కొండూరు చెరువు మరవ.
### తిమ్మ గాని పల్లి కుంటకు చేరిన హంద్రీనీవా నీరు.

ప్రజా భూమి,లేపాక్షి:



మండల పరిధిలోని కొండూరు చెరువు హంద్రీనీవా నీటితో రెండు రోజులుగా మరువ పారుతోంది. గత పది రోజులుగా వచ్చిన హంద్రీనీవా నీటితో కొండూరు చెరువు నిండింది. ప్రస్తుతం ఆ నీరు కొర్లకుంట, దేమకేతేపల్లి, లేపాక్షి పెద్ద చెరువుకు హంద్రీనీవా నీరు రావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం కొండూరు చెరువు నుండి తిమ్మగాని పల్లె చెరువుకు హంద్రీనీవా నీరు చేరుతోంది. ఆ చెరువు నిండిన తర్వాత క్రింది చెరువులకు నీరు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారుల పేర్కొంటున్నారు. అయితే మండల పరిధిలోని ప్రధాన చెరువులకు నీరు వస్తే మండల వ్యాప్తంగా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉన్నట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు. క్రింది చెరువులకు నీరు వదిలే నిర్ణయం అధికారులపై ఆధారపడి ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవ తీసుకుని లేపాక్షి మండలం తో పాటు హిందూపురం రూరల్ మండలం చెరువులకు హంద్రీనీవా నీటిని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు పేర్కొంటున్నారు.

## శ్రీహరికోట విజ్ఞానయాత్రకు విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇన్ స్పైర్ మనాక్ అవార్డులో ఉత్తమ ప్రయోగ నమూనాలను తయారుచేసిన విద్యార్థులకు విజ్ఞాన యాత్రలో భాగంగా బుధవారం రాత్రి శ్రీహరికోటకు బయలుదేరి వెళ్లారు. ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్నలక్ష్మిలు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఇన్ స్పైర్ అవార్డులలో భాగంగా మడకశిర, హిందూపురం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 9 తరగతులలో చదువుతున్న విద్యార్థులు తయారుచేసి పంపిన ప్రాజెక్టులలో ఎంపిక చేసిన చేసిన విద్యార్థులను విద్యాశాఖ నెల్లూరులోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రానికి విజ్ఞాన యాత్రకు ఎంపిక చేసింది. దాదాపు 50 మంది విద్యార్థులు ఈ విజ్ఞాన యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బివి ప్రసాద్, జగదీశ్, విజయ భార్గవి, శైలజ, అనిత పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ లపై అప్రమత్తంగా ఉండాలి

- సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టి
- నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బు పంపరాదు : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్లు సృష్టించి.. నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడుతున్నారని, నకిలీ అకౌంట్ లపై సహ ఉద్యోగులు, ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సూచించారు. సహ ఉద్యోగులైనా, తెలిసినవారైనా నిర్ధారించు కోకుండా ఎలాంటి డబ్బులు పంపరాదని సూచించారు. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి డబ్బులు అడుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, జిల్లాలో ఒక మున్సిపల్ కమిషనర్, ఒక తహసిల్దార్, ఇతర ఉన్నతాధికారుల నకిలీ అకౌంట్ లను సోషల్ మీడియాలో సృష్టించి డబ్బులు కావాలని అడగడం జరిగిందన్నారు. ఈ విషయమై ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతనే డబ్బులు పంపాలని సూచించారు. తెలిసినవారైనా, సహ ఉద్యోగులైన మెసేజ్ లు వచ్చిన వెంటనే డబ్బులు పంపరాదని, వారితో ఫోన్లో మాట్లాడి నిర్ధారించుకోవాలని, నకిలీ అకౌంట్ల విషయమై తమ పొరుగు వారికి కూడా తెలియ జేయాలన్నారు. ఎవరికైనా సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ల నుంచి మెసేజ్ లు వచ్చిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. పలు సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

## మాపై నమ్మకం ఉంది.. అందుకే మాతో సమస్యలు చెప్పుకుంటున్నారు

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాభూమి, అనంతపురము



"ప్రజలకు మాపై నమ్మకం ఉంది.. అందుకే మాతో వారి సమస్యలు కిచెప్పు కుంటున్నారు.." అని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్థానిక అర్బన్ కార్యాలయంలో ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులతో కలిసి ప్రజల నుంచి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు దివ్యాంగులు రావడంతో ఎమ్మెల్యే తన కార్యాలయం కిందకు వచ్చి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. ఎక్కువగా హౌసింగ్, రెవెన్యూ సమస్యలపై అర్జీలు వచ్చాయి. గత ఐదేళ్లలో పేదలకు ఇళ్లు అంటే అక్రమ వసూళ్లు చేశారనీ, టిడ్కో ఇళ్ల కోసం 20 నుంచి 50వేలు వసూళ్లు చేశారని, నగరంలో ఇష్టా నుసారం భూములు ఆక్రమించారనీ ఎమ్మెల్యే దృష్టికి రాగా, వీటన్నింటినీ కలెక్టర్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. త్వరలోనే టిడ్కో ఇళ్లు, అర్హులైన వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. 10నెలల్లో ఈ ప్రభుత్వం ప్రజల మన్నన పొందిందని ఎమ్మెల్యే అన్నారు. గత ఐదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దారని, ప్రజలకు ఈ ప్రభుత్వంపై ఒక నమ్మకం, భరోసా ఏర్పడిందని , మరో 25ఏళు తమ టీడీపీ అధికారంలో ఉంటుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

## ఆర్థిక సంఘం సభ్యులుగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

### -అభినందించిన మున్సిపల్ కౌన్సిలర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆర్థిక సంఘం సభ్యులుగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంబంధిత అధికారుల నుండి ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ 16వ ఆర్థిక సంఘం సభ్యులుగా నియమితులు కావడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో ఆర్థిక సంఘం సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గురువారంతిరుపతి లో జరిగే 16వ ఆర్థిక సంఘం సమావేశంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. 16వ ఆర్థిక సంఘంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 మంది సభ్యులు కార్పొరేషన్స్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్ ఉన్నారని, రాయలసీమలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తులో మున్సిపాలిటీల సమగ్ర ప్రగతిపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ఉండ డంతో అధిక నిధులు తీసుకొచ్చి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో హిందూపురం మున్సిపాలిటీని ప్రజల అభిమానంతో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుంటే ఉద్యమమే: విద్యార్థులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశి యాదవ్

ప్రజాభూమి, అనంతపురము



ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం సాగిస్తామని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లాలోని గుంతకల్లు పట్టణంలో వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వైయస్సార్సీపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ తో కలిసి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడారు. ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ ల బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బకాయిలు రూ.3,900 కోట్లకు గాను , కూటమి ప్రభుత్వం కేవలం రూ.1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరుకి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందన్నారు. ఈ విద్యా సంవత్సరం లో రూ.3,900 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో రూ.2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని విమర్శించారు. పరీక్షల ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ధ్వజమెత్తారు.కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామని తెలిపి కూడా ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. సెమిస్టర్ వారీగా ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని ఒత్తిడి చేస్తుంటే.. అలాంటి కాలేజీలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల్ని విద్యకి దూరం చేసే కూటమి చర్యలపై ఉద్యమిస్తామని చంద్రశేఖర్ యాదవ్ తో పాటు వైయస్సార్సీపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. నియోజకవర్గ అధ్యక్షులు నక్క నారప్ప మాట్లాడుతూ, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆవేశానికి గురవ్వక తప్పదని, విద్యాభివృద్ధిని సాధించకపోగా, విద్యా వ్యవస్థల నాశనానికి మంత్రి పూనుకున్నారని ఆరోపించారు. త్వరలో ఉద్యమాలు కూడా బలంగా చేస్తామని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం పట్టణ నాయకులు మణి, శాంతు, గణేష్, జయరెడ్డి, ఫయాజ్, పవన్, ప్రదీప్, విష్ణు సాయి యాదవ్, శర్మహ్, సూర్య, రాహుల్ రెడ్డి, నరసింహ, రాజు, రాజశేఖర్ యాదవ్, హుస్సేన్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం

-మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన
-ఎపి మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ పెడరేషన్ కార్యదర్శి జగదీష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 36 ప్ర కారం ఇంజనీరింగ్ కార్మికులందరికీ రూ. 21 వేలు వేతనాలు చెల్లించాలని, ఆప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పారిశుద్ధ్య కార్మికులు మండుటెండలను సైతం లెక్క చేయకుండా మున్సిపల్ కార్యలయం ఎదుట నడి రోడ్డుపై మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సాయంత్రం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ, పురపాలక సంఘంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్, ఆఫీస్ స్టాఫ్, పంప్ హౌస్ వర్కర్స్, వాల్ అపరేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్ లు ఆప్కాస్ లో పనిచేయడం జరుగుతోందన్నారు. ఇటీవల మంత్రివర్గం ఈ విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయం చేయడం జరిగిందని, దీనిపైన అనేక అనుమానాలు ఉన్నట్లు తెలిపారు. ఆప్కాస్ రద్దు చేస్తే ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబం ఆదుకునేందుకు రూ. 7 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని , దహన సంస్కారాలకు రూ. 20వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలని, రిస్క్ అలవెన్స్, టి.ఎ., డి. ఎ లు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, కార్మికులకు అవసరమైన పనిముట్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ కమిటీ అధ్యక్షులు కే. మల్లికార్జునతో పాటు నాయకులు ఆనంద్, రామచంద్ర, నారాయణ, బాలాజీ, చంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, కవితమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఈ సేవా యజ్ఞంలో నేను కూడా భాగస్వామ్యమవుతాను : ఎమ్మెల్యే దగ్గుపాటి

### మీనాక్షమ్మ సమ్మిళత వికాస కేంద్రంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం
### అంధ విద్యార్థులు, అనాథ, నిరుద్యోగులకు సాంకేతిక విద్య కోసం ల్యాబ్

ప్రజాభూమి, అనంతపురము



అంధ విద్యార్థులు, అనాథ నిరుద్యోగుల కోసం చేస్తున్న సేవా యజ్ఞంలో తాను కూడా భాగస్వామ్యం అవుతానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో నూతనంగా కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. బెలుగుప్ప మండలం తగ్గుపర్తి గ్రామానికి చెందిన దబ్బర రామకృష్ణ ఈ కంప్యూటర్ ల్యాబ్ కు సహకారం అందించారు. స్కిల్ సాఫ్ట్వేర్ ఫైనాన్స్ డైరెక్టర్ గా రామకృష్ణ కొనసాగుతున్నారు. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చి సాఫ్ట్వేర్ కంపెనీ స్థాపన వరకు వెళ్లిన రామకృష్ణను ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా అభినందించారు. ముందుగా ఈ ప్రారంభోత్సవానికి వచ్చిన దగ్గుపాటికి ఇక్కడి విద్యార్థులు, కేంద్రాన్ని స్థాపించిన రవికాంత్ రమణతో పాటు పలువురు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ల్యాబ్ ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలువురు విద్యార్థులు ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షల్లో 980 మార్కులు సాధించడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రవికాంత్ రమణ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి జిల్లాలో ప్రతి ఒక్కరూ చెప్పుకుంటున్నారని అన్నారు. ఆయన చేస్తున్న ఈ సేవా కార్యక్రమంలో దబ్బర రామకృష్ణ కూడా పాలుపంచుకోవడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ కేంద్రం మరింత విస్తరించేందుకు వరకు స్థలాన్ని తాను అర్బన్ నియోజక వర్గ పరిధిలో అందజేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. త్వరలోనే ఇందుకు సంబంధించి కలెక్టర్ తో మాట్లాడతానని ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో మరికొంతమంది భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, వెంకట నారాయణ, పార్నపల్లి ధనంజయ నాయుడు, దబ్బర దామోదర్ నాయుడు, తిరుపతి నాయుడు, శ్రీనాథ్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ పాల్గొన్నారు.

ప్రజాభూమి


# కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాల గంగాధర్ రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల**



ఉమ్మడి కడప జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ కానిస్టేబుల్స్ , హెడ్ కానిస్టేబుల్స్అసోసియేషన్. నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యవర్గం లో ప్రెసిడెంట్ బాలగంగాధర్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి సి నాగేంద్ర ,ట్రెజరర్ టి. ఆంజనేయులు , అసోసియేట్ ప్రెసిడెంట్ గా జి. శ్రీనివాసులు, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నోడల్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్ రవికుమార్ మర్యా దపూర్వకంగా బుధవారం వారు కలిసి దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొబిషన్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి ఆయనకు వివరించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్ లకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకొస్తే నా వంతు సహాయ సహకారాలు అందిం చేందుకు కృషి చేస్తానని వారికి మాటిచ్చారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గీత తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార పక్షోత్సవం పై అవగాహన

**ప్రజా భూమి తొండూరు**




7 వ పౌష్టికాహార పక్షోత్సవం ఏప్రిల్ 8 నుండి 22 వ తేదీ వరకు నిర్వహించబడును. ఇందులో భాగంగా 1000 రోజుల సంరక్షణ గురించి ఐ సి డి యస్ సూపర్వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో తొండూరు అంగన్వాడి కేంద్రంలో సమావేశం నిర్వహించడమయినది. గర్భం దాల్చినప్పటినుండి బిడ్డకు 2సంవత్సరాలు పూర్తి అయ్యే కాలాని 1000 రోజుల సంరక్షణగా పరిగణింప బడుతుంది. తొండూరు పి హెచ్ సీ మల్లయ్య ఈ కార్యక్రమం గురించి అంగన్వాడి కార్యకర్తలుకు అవగాహన కల్పించడమయినది. ఈ కార్యక్రమంకు ఏపిఎమ్ వెంకటనారాయణ , సీ సీ ఆంజనేయులు , మహిళా పోలీసు గురుప్రవీణ, అంగన్వాడి కార్యకర్తలు, యానిమేటర్లు హాజరు అయ్యారు

# గ్యాస్ లీక్ ప్రమాదాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాభూమి, పులివెందుల**



మహిళలు గ్యాస్ లీక్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి అంటూ అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక రోటరీపురం లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ స్టేషన్ అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గ్యాస్ లీక్ ప్రమాదాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు గ్యాస్ ప్రమాదములు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ,గ్యాస్ ప్రమాదం జరిగిన తర్వాత వాటి నివారణ చర్యలు డెమో ద్వారా చూపించడమైనది . ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు గ్రామాలలో స్ప్రేయింగ్

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**



దోమల నివారణ లక్ష్యంగా ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తమ పరిది లోని ఉప కేంద్రము నందు బుధవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని మంటపం పల్లి ఉపకేంద్ర నందు గల గ్రామము లో మారెయ్యగారి పల్లి మంటపం పల్లి అచ్చంపేట మల్లంపేట హర్పిపురం గ్రామాలకు ముందస్తు జాగ్రత్త చర్యలు బాగంగా ఏసిఎం 5% పోకల స్ప్రేయింగ్ చేయించుకో వాలిసిందిగా గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. నివాస ప్రాంతాలలో దోమల నివారణ కొరకు స్ప్రేయింగ్ చేశారు అలాగనే చింతరాజుపల్లి సచివాలయం పరిదిలో గల గ్రామాలు చింత్రాజు పల్లి పట్టర్ పల్లి చెనువారి పల్లి కొమిటిపల్లి బోటు కింద పల్లి 18/4/2025 నుండి 19/4/2025 తారీఖుకులో స్ప్రెయింగ్ జరుగును కావున గ్రామ ప్రజలందరు స్ప్రేయింగ్ చేయించు కోవలిసిందిగాకోరడం అయింది. అలాగే అనగా 16/4/2025 తారీఖున మండపంపల్లి మారయ్య గారీ పల్లి ఏసిఎం 5% చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఇండ్ల సుబ్బారాయుడు సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్ధవటం, మరియు ఎస్ఎం భాష సూపర్వైజర్, ఎ ఎన్ ఏమ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకం పరిశీలించిన మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

**ప్రజాభూమి పోరుమామిళ్ల:**



పోరుమామిళ్ల జెడ్పీ హైస్కూల్ మధ్యాహ్నం భోజనం పథకాన్ని బుధవారం పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేద విద్యార్థికి మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అందించాలని సదుద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పథకాన్ని విద్యార్థులకు ఎంతవరకు సద్వినియోగం జరుగుతుందో అని తనిఖీ చేయడం జరిగిందన్నారు. పిల్లలకు మంచి సౌకర్యమైన భోజనం అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

## తీరు మారకుంటే కఠిన చర్యలు ఉంటాయన్న సిఐ చాంద్ భాష

**ప్రజాభూమి, పులివెందుల**



రౌడీ షీటర్లు ప్రవర్తనతో మెలగాలి అని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ చాంద్ బాషా హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వ హించారు. రౌడీ షీటర్లు మట్కా, జూదము తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్య లు తీసుకుం టామన్నారు, తీరు మారకుంటే తాట తీస్తానని హెచ్చరించారు అలాగే గట్టి నిఘా ఏర్పా టు చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాసులు తదితర పోలీసులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠం పరిసరాలలో అన్యమత ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

## భారతీయ జనతాపార్టీ బి.మఠం కమిటీ

**ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం**



శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పరిసర ప్రాంతాలలో గత రెండు రోజులుగా అన్య మతస్తుల వారు ఇతర మతాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు అతికిం చదంపై భారతీయ జనతా పార్టీ బ్రహ్మంగారి మఠం శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ సుబ్బరాయుడు మా ట్లాడుతూ హిందూ దేవాలయాలకు సంబంధించిన ప్రదేశాల లో అన్య మతస్తులవారు వాల్ పోస్టర్లను అతికిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం యాజమాన్యం వారు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాల పరిరక్షణ కొరకు అధికారులు పనిచేయాలన్నారు గత రెండు రోజులుగా గత రెండు రోజులుగా బ్రహ్మంగారిమఠం సరిసర ప్రాంతాలలో అన్య మతస్తుల సం బంధించిన వారు వాల్ పోస్టర్లు అతికించి హిందువుల మనో భావాలు దెబ్బ తినే విధంగా మరియు శ్రీ వీరబ్రహ్మం ద్రస్వామి భక్తుల మనోభావాలకు భంగం కలిగే విధంగా ప్రవ ర్తించిన వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇకనుండి బ్రహ్మంగారి మఠం పరిసర ప్రాంతాలలో ఎలాంటి అన్ని మతస్థల ప్రచారాలు జరిగిన వారిపై తక్షణం చర్యలు తీసుకునే విధంగా అధికారులు కృషి చేయాలన న్నారు. వారి వెంట మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి మైదుకూరు మండల అధ్యక్షులు దేవేందర్ మాజీ అధ్యక్షులు రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం, ఈశ్వరయ్య, అంకిరెడ్డి, రమణ, శివ తదితరులు ఉన్నారు.

# అధికారుల పర్యవేక్షణలో గురుపూజ ఆరాధన మహోత్సవాలు నిర్వహించాలి

## భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పుష్పల శ్రీనాద్

**ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం**




జగద్గురు శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గురుపూజ ఆరాధన మహోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పిస్తున్న విలువైన కానుకలు దుర్వినిగం అవుతున్న నేపథ్యంలో రాబోయే ఉత్సవాలను ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీజిల్లా అధ్యక్షులు పుష్పాల శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఉండిన లెక్కింపు సమయంలో సీసీ కెమెరాలు పర్యవేక్షణ లేని కారణంగా భారీగా అక్రమాలు జరుగుతున్నట్లు భక్తులు ఆరోపిస్తునందున ప్రస్తుత స్థానంలో మరొక నిజాయితీగల అధికారిని నియమించి ఉత్సవాలను జరపాలనిభారతీయ జనతా పార్టీ తరపున కోరుతున్నామన్నారు. ప్రధానంగా గత 13 14 వ తేదీలలో మఠం పరిధిలో అన్యమత పోస్టర్లు అతికించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు దేవాదాయ ధర్మదాయ చట్టం సెక్షన్ 33 /1987 ప్రకారం మఠం పరిసరాలలో అన్యమత ప్రచారం చేయడం నేరమన్నారు. భక్తుల మనోభావాలను గాయపరిచే ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండటానికి పోస్టర్లు అతికించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆయన కోరారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పిట్ పర్సన్ నియామకం జరిగిన తరువాత చేపట్టిన అభివృద్ధి పనుల కోసం వినియోగించిన నిధులపై భారీగా అవినీతి జరిగిందని ఆరోపణలు వస్తున్నందున జిల్లా ఉన్నతాధికారులతో న్యాయ విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు భక్తులు బ్రహ్మంగారి మఠం అభివృద్ధి కోసం సమర్పిస్తున్న విరాళాల వివరాలు ప్రత్యేకించి ఆదాయ వ్యయాలను డిజిటలైజేషన్ చేయడం ద్వారా పారదర్శకంగా బ్రహ్మంగారి మఠం వ్యవహారాలని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట భారతీయ జనతా పార్టీ బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య అంకిరెడ్డి తదితరులు ఉన్నారు.

# శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉన్న 80 సంవత్సరాలు పైబడిన పాత భవనం

## ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలి ప్రాణహాని జరిగితే బాధ్యులు ఎవరు ?

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణ పరిధిలోని పాత గంగిరెడ్డి హాస్పిటల్ సమీపంలో శిథిలావస్థకు చేరుకున్న ఒక పాత మిద్దె కూలడానికి సిద్ధంగా ఉండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పాత గంగిరెడ్డి హాస్పిటల్ సమీపంలో ఉన్న పాత మిద్దె పక్కన ఉన్నటువంటి రోడ్డు వాహనాల రాకపోకలతో ఎప్పుడు రద్దీగా ఉండడంతో భవనం కూలిపోయి ఏదైనా ప్రమాదం జరిగితే దిక్కు ఎవరని? పలువురు ప్రశ్నిస్తు న్నారు. అంతేకాకుండా వర్షాలు కూడా కురుస్తుం డడంతో భవనం కూలిపో యి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆ ప్రాంత వాసులు భయభ్రాం తులకు గురవుతున్నారు. గతంలో కూడా వర్షాలు పడినప్పుడు భవనం గోడ నుంచి రాళ్లు రోడ్డు పడడంతో కొంత ప్రమాదం కూడా తప్పిందని స్థానికులు తెలిపారు. భవన యజమాని మాత్రం ఎవరు ఎలా పోతే నాకేమిటి అని ఆ పాత భవనాన్ని పట్టించుకోవడం వదిలేశారు. ఆ భవనం ప్రధాన రహదారిలో ఉండడంతో ఏదైనా ప్రమాదం సంభవిస్తే భారీ ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. అదే జరిగితే అటు గృహ యజమాని, ఇటు దృష్టికి వచ్చినా కూడా నిర్లక్ష్యం వహించిన అధికారుల పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా రు . ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఇంటి యజమానికి నోటీసులందించి భవనాన్ని కూల్చేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### ఇంటి యజమాని కి నోటీసులు

పట్టణంలోని పాత గంగిరెడ్డి హాస్పిటల్స్ సమీపంలో కోలడానికి సిద్ధంగా ఉన్న భవన యజమానికి నోటీసులు ఇస్తామని రాముడు తెలిపారు. ముందుగా ఇంటి యజమాని కూల్చడానికి అనుమతులు అడిగితే అనుమతులు ఇస్తామని, లేనిపక్షంలో ఇంటి యజమానికి నోటీసులు ఇచ్చి మున్సిపల్ సిబ్బందితో కూల్చివేస్తామని ఆయన తెలిపారు

# కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త- ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు

**ప్రజాభూమి, వేంపల్లె**



సతీ సహగమనమును వ్యతిరేకించిన తొలి యుగ పురుషుడు కందుకూరి విరేశలింగం పంతులు గొప్ప సంఘ సంస్కర్త, వివేకావర్ధినితో పాత్రికేయానికి వన్నెతెచ్చిన బహుముఖ ప్రజ్ఞశాలి, హితకారిణి సమాజమే అలంబానగా ఎందరో ఆపన్నులకు కొత్త జీవితాన్ని అందించారని స్థానిక వైస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం కందుకూరి వీరేశలింగం జయంతి ని పురస్కరించుకొని ఆ కళాశాల తెలుగు శాఖ ఆధ్యక్షురాలు డాక్టర్ నాగలక్ష్మీ దేవి కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి, సంక్షేమానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులని, రచయితగా తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అన్నారు. సాంఘిక దూరాచారాలను కూకటి వేళ్ళతో రూపుమాపెందుకు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, కళాశాల గ్రంధాలయ అధ్యక్షులు మాధవరావు, కంప్యూటర్ లెక్చరర్ కిరణ్మయి, రేష్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కడప-చెన్నై జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు - సీఐ బాబు

**ప్రజాభూమి ఒంటిమిట్ట:**



కడప-చెన్నై జాతీయ రహదారి మీద జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు నిఘాను కట్టుదిట్టం చేశారు. సీఐ బాబు, ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా, అనుమానాస్పద వాహనాలపై కఠిన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతో పాటు కార్లు, లారీలను నిలిపి వారి డాక్యుమెంట్లు జాగ్రత్తగా పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, ప్యాల్యూషన్ అండర్ కంట్రోల్ (పి యు సి) సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్ తదితర అవసరమైన పత్రాల జారీ మరియు చెలామణి స్థితిని పోలీసులు చూసారు. తనిఖీల్లో పలు నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు చలాన్లు జారీ చేశారు. బైక్ రైడర్లు హెల్మెట్లు ధరించకపోవడం, ఓవర్లోడెడ్ ఆటో లను, అలాగే అంధాకారంగా ఉండే గ్లాస్లతో ఉన్న కార్లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. సీఐ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజల రక్షణ, నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాల అమలు కోసం ఈ తనిఖీలు చేపట్టాం. ఎలాంటి నిబంధనల ఉల్లంఘనైనా తగిన చర్యలు తీసుకుంటాం. భద్రతాపరమైన దృష్టికోణంతో ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయి" అని పేర్కొన్నారు. తనిఖీ నిర్వహణలో ఏఎస్ఐ మోహన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, రచయిత

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**ప్రజాభూమి, వేంపల్లె**



స్వర్గీయ వీరేశలింగం పంతులు గొప్ప సంఘ సంస్కర్త, రచయిత, నవ్యాంధ్ర వైతాళికుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. స్వర్గీయ కందుకూరి 177 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు బుధవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. సాహిత్యాన్ని శక్తివంతమైన ఆయుధంగా చేసుకుని బాల్య వివాహాలు, స్త్రీల పట్ల వివక్ష, అవిద్య, అవినీతి, సాంఘిక దురాచారాలను రూపుమాపుటకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని శ్లాఘించారు. స్త్రీ విద్యను, వితంతు వివాహాలను ప్రోత్సహించారు. సంఘ సంస్కరణలతో పాటు తెలుగు భాష అభివృద్ధికి కృషి చేశారన్నారు. గద్య తిక్కన గా పేరు గాంచారు. ఈ జయంతి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, రమణ, వినయ్, వెంకటేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పరిశోధనలకు పీహెచ్డీ లో పట్టా

**ప్రజాభూమి, పులివెందుల**



పట్టణంలోని జెఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్న రఘునాథ్ కుమార్ బాబుకు సైబర్ సెక్యూరిటీలో పరిశోధన చేసినందుకు గానూ పీహెచ్డీ లో పట్టా లభించింది. జెఎన్టీయూ కళాశాలలోని అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న రఘునాథ్ కుమార్ బాబు పనిచేస్తూ చెన్నైలోని బిగ్ డేటా విత్ సైబర్ సెక్యూరిటీలో గత నాలుగేళ్లుగా పీహెచ్డీ చేస్తున్నా డు. సైబర్ సెక్యూరిటీ పరిశోధనలు చేసినందుకుగా ను ఈనెల 15వ తేదీన పీహెచ్ డీ పట్టా ఇవ్వడం జరిగిందని అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘునాధ్ కుమార్ బాబు తెలిపాడు, ప్రొఫెసర్ రఘునాథ్ బాబును కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ప్రజాభూమి



## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125 జయంతి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవములను పురస్కరించుకొని మార్కాపురం రాచపూడి పుల్లయ్య ధర్మ సత్రం నందుగల పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహములకు పూలమాలలు సమర్పించి జోహార్లు అర్పించడమైనది, తదుపరి మిఠాయిలు పంచడము జరిగినది, ఈ కార్యక్రమమునకు V207A, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, వాసవి విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, వాసవి విజన్ క్లబ్ మాజీ అధ్యక్షులు: గుర్రం రామారావు, వాసవియన్ బైసాని నాగేశ్వరరావు పాల్గొనడము జరిగినది.

## పట్టణం, చుట్టుపక్కల గ్రామాల వారికి మార్కాపురం పోలీసు వారి విజ్ఞప్తి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఈ మధ్యకాలంలో ఒక గ్యాంగ్ కారులో వచ్చి ఊరి చివర తాళాలు వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో బంగారు మరియు విలువైన వస్తువులను దొంగతనం చేసుకొని వెళుతున్నారని సమాచారం ఉన్నందున, ఎవరైనా ఏదైనా అత్యవసర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లేవారు, మార్కాపురం పట్టణ పోలీసు వారికి సమాచారం ఇచ్చినచో అట్టి ఇళ్లపై నిగా ఉంచి వీలైతే లాకొడ్ హౌస్.మానిటరింగ్ సిస్టం కెమెరాను అమర్చడం జరుగుతుంది కావున సకాలంలో పోలీసులకు తెలియజేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ మీ వస్తువులకు భద్రత కల్పించుకోగలరని మార్కాపురం పోలీస్ వారి విజ్ఞప్తి.పైన తెలిపిన విధంగా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా మీ ఏరియాలలో సంచరిస్తూ ఉన్నట్లయితే వెంటనే మార్కాపురం పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు తెలిపారు

## పోలీస్ వాహనం, ఐషర్ బండి ఢీ :తప్పిన పెను ప్రమాదం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం చింతగుంట్ల వద్ద ప్రమాదం తృటిలో తప్పింది. మార్కాపురం నుంచి కంభం వెళ్తున్న పోలీస్ వాహనాన్ని, ఎదురుగా కంభం నుంచి వస్తున్న ఐషర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలూ కొంత మేరకు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న వారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కానీ ఆ తర్వాత ఎవరికీ ఏమీ కాకపోవటంతో స్థానికులు ఊరట చెందారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరిస్తాం.

## అమర జీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. కనిగిరి పట్టణంలో నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ ఆలంపల్లి శ్రీనివాసులు బొంతల సుధీర్. పాల్గొన్నారు అనంతరంస్థానిక అమ్మవారి శాలలో పూజలు నిర్వహించిన అనంతరంభారీ కాన్వాయ్ తో బయలుదేరి వెళ్లిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

## పేదల ఇళ్లకు విద్యుత్ మీటర్లు ఇవ్వండి: మూలం చంద్రమోహన్ రెడ్డి..!

ప్రజాభూమి ,చంద్రగిరి:



తిరుపతి రూరల్ మండల పరిధిలోని, నిరుపేదలు నిర్మించుకునే ఇళ్లకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలని,తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డిలు సంయుక్తంగా తెలిపారు.ఈ క్రమంలో వారు ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ సీఎండీ సంతోష రావును కలిసివినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రధానంగా గాంధీపురం, అవిలాల, సాయినగర్, లింగేశ్వరనగర్, తుమ్మలగుంట, పేరూరు, వేదాంతపురం, మల్లంగుంట గ్రామ పంచాయతీల్లో, చాలా మంది పేదలు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని, విద్యుత్తు మీటర్ల కోసం ఎదురుచూస్తున్నా, సంబంధిత విద్యుత్తు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. లక్షలు ఖర్చు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసినా, విద్యుత్తు సరఫరా లేకుండా, అష్టకష్టాలు పడుతున్నారని, వారందరికీ తక్షణం విద్యుత్తు మీటర్లు మంజూరు చేయాలని కోరారు. పలు చోట్ల విద్యుత్తు సరఫరా లేకుండా, చీకట్లో జీవనం సాగిస్తున్నారని, చీకట్లో తెలియకుండా విష సర్పాలు కాటుకు గురవుతున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు నాని మాటలు వినిఆలస్యం చేస్తేఆందోళనకు సిద్ధమవుతామనితెలిపారు.ఈ మేరకు స్పందించిన సీఎండీ సంతోషరావు తప్పకుండా, ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారందరికీ, విద్యుత్ మీటర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుమ్మలగుంట సర్పంచ్ సుబ్బరామిరెడ్డి,ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ బుజ్జమ్మ, గాంధీపురం సర్పంచ్ లక్ష్మి,మన్నూరు శివపాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పట్టణంలోని ముక్కడిపేట లో ఉన్న బిసి వసతి గృహంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి బాబావలి ఆధ్వర్యంలో బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, వసతి గృహ విద్యార్థుల సమస్యలపై పిడిఎస్ యు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను చేస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. లేనిపక్షంలో వసతి గృహ విద్యార్థులతో కలిసి పోరుబాట పడుతామన్నారు. ఈ కార్య కమంలో నూతనంగా ఎంపికైన నాయకులతో పాటు పిడిఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం, పట్టణ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించేందుకు వారధులుగా పని చేయండి

నూతన ఎన్జీఓ హెూం ప్రారంభోత్సవంలో ఉద్యోగులకు ఎంపీ అంబికా విజ్ఞప్తి

ప్రారంభోత్సవంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము





ప్రభుత్వంలో వివిధ సంక్షేమ ఫలాలను ప్రజలకు త్వరగా అందించడానికి అధికారులకు, నాయకులకు మధ్య అనుసంధానంగా ఉద్యోగులు పని చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. నగరంలోని టవర్ క్లాక్ వద్ద బుధవారం నూతన ఎన్జీవో హెూం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ, కార్యాలయంలో ప్రజలు ఎవరైనా సమస్యల కోసం వస్తే వీలైనంత త్వరగా పరిష్కరించి, ఉన్నతాధికారులకు తెలియజేసి ప్రజల సమస్యను పరిష్కరించడానికి ఉద్యోగులు పనిచేయాలని కోరారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇవ్వాలని, రూ.30 కోట్ల బకాయిలను ప్రభుత్వమేర్పడగానే రూ.7.5 కోట్లు విడుదల చేశారన్నారు. "ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందిలో ఉన్నప్పటికీ సీఎం దఫదఫాలుగా విడుదల చేస్తున్నారు, ఉద్యోగుల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని, ఉద్యోగులు స్వేచ్ఛాయుతంగా పనిచేయడానికి పనిచేస్తున్నారు" అని తెలిపారు. జిల్లాలో ఏవైనా సమస్యలు ఉన్నచో తమకు తెలియజేయాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, పిఆర్సి అంశాన్ని ఉద్యోగుల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. తన గెలుపులో ఎన్జీఓల పాత్ర చాలా ఉందన్నారు. వారు నాకు ఎన్నికల ముందు అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ఇంతకుముందు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లుకు కూటమి ప్రభుత్వం ఉపశమనం కలిగించిందన్నారు. వారికి రావాల్సిన డీఏలు, అరియర్స్, జీపీఎఫ్, ఏపీజీఎస్ఐలు తదితర వాటిని ఒక్కొక్కటికి చెల్లిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రయత్నం చేస్తోందన్నారు. ఇప్పటికే జీపీఎఫ్, ఏపీజీఎలలకు సంబంధించి దాదాపు రూ.7500 కోట్లు బకాయిలు చెల్లించిందన్నారు. మరోవైపు ఉద్యోగులకు అందాల్సిన డీఏలపై ఇప్పటికే చర్చలు జరుపుతున్నారన్నారు. త్వరలోనే వాటిని సైతం ఉద్యోగులకు అందించే అవకాశం ఉందన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఏపీఎన్జీఓ జిల్లా కార్యాలయాన్ని కోల్పోవాల్సి వచ్చిందని, ఇప్పుడు నూతన భవనం నిర్మించుకున్నారని, వారికి ఏ సమస్య ఉన్న తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పార్కింగ్ సమస్య తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు చంద్రశేఖర రెడ్డి, చంద్రమోహన్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దస్తగిరిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, ప్రసాద్ యాదవ్, కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వోద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్ లో గణేశ సాయి ఆలయ వార్షికోత్సవం

### - కరస్పాండెంట్ బి .చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణంలో ఉన్న శ్రీ గణేశ సాయి ఆలయం 13వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయంలో సామూహిక సత్య సాయి వ్రతాన్ని ఆచరించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై వ్రతంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలు, వేద పారాయణం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి.

ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కోలాటం, భక్తి గీతాలు, సాయి లీలా విన్యాసాలు వంటి కార్యక్రమాలతో ఆహ్లాదాన్ని అందించారు. చిన్నారులు భక్తి నృత్యాలతో అలరిస్తే, కోలాటంతో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం శ్రీ గణేశ సాయి స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా పాఠశాల ప్రాంగణంలో తిప్పి, పుష్పాలతో అలంకరించిన పల్లకిలో భక్తి శోభను చాటారు. భక్తులు "ఓం శ్రీ సాయినాథాయ నమః" నినాదాలతో ప్రాంగణాన్ని ప్రకాశింపజేశారు. ఆహ్వానితులందరికీ ప్రత్యేక పూజా ప్రసాదం పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సమష్టిగా ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ 13 ఏళ్లుగా తమ పాఠశాలలో భక్తి శ్రద్ధలతో సాగుతున్న గణేశ సాయి సేవా యాత్ర మరింత విశ్వాసం, సమర్పణతో కొనసాగుతుంది అని అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పించారు.

## మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక చర్యలు- వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘం పరిధిలో అన్ని వార్డుల్లోనూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావుతో కలిసి మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ 1వ వార్డు కొట్నూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వీధి దీపాలు వెలగడం లేదని, కాలువలు, నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వారి ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందిస్తూ వార్డు ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడైనా తమను కలవవచ్చని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజు, మున్సిపల్ అధికారులతో పాటు వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, డైమండ్ బాబా, అంజాద్, వార్డు ఇంచార్జ్ చంద్ర శేఖర్, టీడీపీ నాయకులు రామాంజి, రామకృష్ణ, అశ్వర్థ, నాగభూషణం, కిష్టప్ప, వెంకటేష్, రాజు, శ్రీరాములు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు కందుకూరి

### ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ ఆయన ఆదర్శంగా తీసుకోవాలి.

### కందుకూరి వీరేశలింగం పంతులు 177 వ జయంతిని ఘనంగా నిర్వహించిన నన్నయ యూనివర్సిటీ.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు నడయాడిన నేలపై ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ ఎంతో ధన్యులు అని, కందుకూరి ని ఆదర్శంగా తీసుకొని సమాజ హితం కోసం జీవించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విసి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ హాజరై ఆయన చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సమాజ సంస్కరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్త్రీ విద్య, వితంతువులకు వివాహాలు వంటివి ఆనాటి కాలంలో నిర్వహించడం ఎంతో గొప్ప సాహస కార్యాలు అని గుర్తు చేశారు. అటువంటి మహనీయుని ఆదర్శంగా తీసుకుని నేటి తరం యువత సమాజ హితమైన కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుకు రావాలన్నారు. తెలుగు శాఖలో కందుకూరి వీరేశలింగం, ఆదికవి నన్నయాలను ఆప్షనల్ సబ్జెక్టులు గా చదువుతున్న విద్యార్థులు వారి ఔన్నత్యాన్ని ఇతరులకు తెలియజేసేవారుగా ఎదగాలని సూచించారు. తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఇటీవల గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర బాయ్ పటేల్ చేతులు మీదుగా రత్నసింహాజీ మహిదా మెమోరియల్ అవార్డును అందుకున్న వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి జ్యోతిర్మయి, తెలుగు శాఖ అధ్యాపకులు డా.తలారివాసు, డా.కె.వి.ఎన్.డి. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ మరియు యూత్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ చర్చ్ లో షాలేమ్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సండేస్కూల్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్. టి.కరుణ్ రాజు మాట్లాడుతూ చాలా మంది చిన్నపిల్లలు మరియు యవ్వనస్థులు సెల్ ఫోన్ కి ,వీడియో గేమ్స్ ,ఫేస్బుక్ వాటికి అలవాట్లకు బానిసై తల్లిదండ్రులు మీద తిరుగుబాటు అవ్వుతూ , చదువు మీద ఏకాగ్రత లేక పోవడం వారు మానసికంగా ఎవరితో కలవకుండా ఒంటరిగా జీవించడం జరుగుతుందని ఈ వేసవి సెలవుల్లో కూడా చిన్ని పిల్లలు సెల్ ఫోన్ కి ఎక్కువ సమయం గడుపుతు వుంటారని అందుకే చిన్న పిల్లలుకు మరియు యవ్వనస్థులకు డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని మంచి మార్గంలో నడిపించే విధంగా టీచర్స్ కి చైల్డ్ సైకాలజీ ,మోటివేషన్ సాంగ్స్ , టీచింగ్ మెథేడ్స్ , మొదలగు వాటిపై సేవాభారత్ టీమ్ నానాజీ ,బి.నానిబాబు మరియు కె.ఎలీషా నేర్పించడం జరిగిందని , ఈకార్యక్రమానికి బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె.ఎలీషా స్పాన్సర్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం కె.రాణి ఓఫీర్ చెతులు మీదుగా టీచర్స్ కి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో ,పి.సి.పి.డబ్ల్యూ. ఎ.సెక్రటరీ. పి.సోంబాబు ,యల్ల అనిల్ కుమార్ ,వి.స్టాన్లీ ,టి.బ్యూలాగ్రేస్ , కె.నిస్సీ , శంఖవరం ,చెబ్రోలు ,నాగులపల్లి ,కుమారపురం ,పిఠాపురం,తదితర ప్రాంతాల నుండి టీచర్స్ పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677